# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 08, నవంబర్ 2025 16 పేజీలు




## రామప్పను దర్శించుకున్న కేంద్ర నీతి అయోగ్ అధికారులు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త

ప్రముఖ దర్శనీయ శైవక్షేత్రం, ప్రపంచ వారసత్వ సంపద కలిగిన పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని శుక్రవారం కేంద్ర నీతి అయోగ్ అధికారులు

2వ పేజీలో...



## కొనుగోళ్లకు.. కొత్త చిక్కులు

సిసిఐ ఆంక్షలతో పత్తి రైతులకు తప్పని తిప్పలు

ఎకరాకు ఏడు క్వింటాళ్లు కొనేలా నిబంధనలు

12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్

అయోమయంలో

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

పత్తి పంట కొనుగోలులో కొత్త నిబంధనలు అమలు చేస్తున్నడంతో పత్తి రైతులకు కొంత చిక్కులు వచ్చి పడ్డాయి. అసలే తీవ్ర వర్షాల కారణంగా పత్తి రైతులు కోలుకోలేని పరిస్థితిలో ఉండిపోయారు. అధిక వర్షాలకు పత్తి తడిసి ముద్దయింది. తీవ్రంగా నష్టపోయారు. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఈ సంవత్సరం పత్తి కొనుగోళ్లలో కొత్త నిబంధనలు అమలు చేస్తుండడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ ప్రవేశపెట్టిన నిబంధనలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. ఎకరాకు 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని ఆంక్షలు విధించారు. గతంలో ఎకరాకు 12 క్వింటాళ్లు కొనుగోలు చేసి ప్రస్తుతము ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడం అన్యాయం అంటున్నారు. దీనికి తోడు పత్తి అమ్మాలంటే కాపాస్ కిసాన్ యాప్ లో వివరాలను నమోదు చేసుకోవాలి. ఈ ప్రక్రియ పత్తి రైతులకు అనుకూలంగా లేకుండా పోయింది. ఒకవైపు ఈ యాప్ ద్వారా నష్టపోతున్న రైతులు మరోవైపు ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేస్తామని కొత్త నిబంధనలు అమలు చేయడము రైతులను ఆందోళనకు గురిచేస్తుంది.

కపాస్ కిసాన్ యాప్, తేమ నిబంధనలు, ఏడు క్వింటాళ్ల కొనుగోలు తదితర అంశాలు రైతులను బాధకు

మరోవైపు తేమ శాతం ఎక్కువగా ఉందని కొర్రీలు పెడుతుంటే ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఒకవైపు

2 లో..



2 లో..

## పట్టుదలతోనే.. లక్ష్య సాధన

జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచన

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త

ములుగు మండలంలోని జగ్గన్నపేట ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం బి.ఈ.ఎల్. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సి.ఎస్.ఆర్. నిధులు క్రింద జిల్లాలోని 9 ఆశ్రమ పాఠశాలలు చిన్న బోయినపల్లి, కర్లపల్లి, లక్ష్మీ నగరం, ఆకులవారి ఘనపూర్, జగ్గన్నపేట, మేడారం, తాడ్వాయి చిరుతపల్లి1, ఊరటం, కే.జీ.వీ. కన్నాయిగూడెం పాఠశాలలకు డిజిటల్ క్లాస్ రూమ్ పరికరాలను సంస్థ తరఫున జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమక్షంలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ హైదరాబాద్ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్ అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమం ములుగు జిల్లాలో చేపట్టడం

శతాబ్దిన్నర గీతాలాపనకు తలవంచిన దేశం..

వర్గబేధం లేకుండా వందేమాతరంకు సలాం..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వెల్లువెత్తిన దేశభక్తి..

వందేమాతరం నామస్మరణతో పరవశించిన భరతమాత..



2 లో..

## వందనం వందేమాతరం

ఉమ్మడి వరంగల్, నవంబర్ 7, ప్రభాతవార్త

శతాబ్దిన్నర ఉత్సవాలు జరుపుకుంటున్న వందేమాతరం గీతానికి యావత్తు భారతదేశం శిరస్సు వంచి నమస్కరించింది. దేశ ప్రభుత్వం



2 లో..

## మేడారంలో కలెక్టర్ విస్తృత పర్యటన

మేడారానికి చేరిన రాతి స్తంభాలు

రాతి కట్టడాలకు ఉపయోగించే రాళ్ళను పరిశీలించిన కలెక్టర్

ఆలయ పునర్నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశాలు

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచన

## కొనుగోళ్లకు కొత్త చిక్కులు

**(మొదటి పేజీ తరువాయి..)**

గురి చేస్తున్నాయి. ఎందుకు పత్తి సాగు చేసామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన నిబంధనలతో ఎక్కువ దిగుబడి పత్తి సాధించిన రైతులు దళారులను ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అవసరమైతే తక్కువ ధరకు కూడా దళారులకు అమ్మాల్సి వస్తుంది. వరుస వర్షాలతో తడిసి ముద్దయిన పత్తి ఇంతవరకు ఆరలేదు. ఇప్పుడిప్పుడే ఆరబెడుతున్నారు. ఈ క్రమంలోనే నిబంధనలు పత్తి రైతులను కోలుకో లేకుండా చేస్తున్నాయి. 8 నుంచి 12 శాతం తేమ ఉంటేనే పత్తి కొనుగోలు చేసేలా కేంద్ర ప్రభుత్వము మద్దతు ధర ప్రకటించింది. వర్షాలకు తేమశాతం 20 వరకు చేరింది. దీంతో పత్తి కొనుగోలు కేంద్రాల్లో పత్తిని తీసుకోవడం లేదు. దిగుబడి నిబంధనలను ఎత్తివేయడమే కాకుండా తేమశాతం పేరుతో చేస్తున్న కోతలను నిలిపివేయాలని పత్తి రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం కష్టపడి పండించిన పత్తి తీరా చేతికొచ్చిన తర్వాత అమ్ముకోవాలంటే నానా అవస్థలు పడుతున్నారు. దిగుబడి పెరిగినా కూడా ఉపయోగం లేకుండా పోతుంది. సిసిఐ నిబంధనలు అధిక దిగుబడి సాధించిన రైతులకు శాపంగా తయారయ్యాయి. ఈ నిబంధనలను మిల్లర్లు కూడా ఒప్పుకోవడం లేదు. నిబంధనలన్నీ సడలించి మొత్తం మిల్లుల్లో పత్తి జిన్నింగ్ అయ్యేలా చర్యలు తీసుకోకపోతే నేటి నుంచి పత్తి సేకరణ నిలిపివేస్తామని జిన్నింగ్ మిల్లర్ల సంఘం నాయకులు ప్రభుత్వానికి అల్టిమేట్ ఇచ్చారు. ఏడు క్వింటాళ్ల కొనుగోలు, తేమ శాతం, కిసాన్ యాప్ తదితర అంశాలను మిల్లర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మొత్తం బిల్లులు తెరవకపోతే కొనుగోలు నిలిపివేస్తామని జిన్నింగ్ మిల్లర్లు అంటున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు పదివేల మెట్రిక్ టన్నుల పత్తిని మాత్రమే కొనుగోలు చేశారు. నిబంధనల కారణంగా ఆశించిన స్థాయిలో సిసిఐ పత్తిని కొనుగోలు చేయలేకపోయింది. ఎల్ 1, ఎల్ 2 ఇలా మిల్లులకు పత్తి పంపేలా నిబంధనలు మార్చటాన్ని మిల్లర్లు అంగీకరించడం లేదు. ఈ సంవత్సరం పత్తి సాగు చేసిన రైతాంగం పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. తుఫానుకు భారీగా పత్తి నష్టం జరిగింది. పరిహారం మంజూరుకు అధికారులు ప్రతిపాదనలు పంపారు. పరిహారం అందజేస్తేనే ఇబ్బందులు తొలిగుతాయని రైతులు అంటున్నారు.

## పట్టుదలతోనే ఉన్నత లక్ష్యాల సాధన

**(మొదటి పేజీ తరువాయి..)**

చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇంత మారుమూల ప్రాంతాలను ఎంచుకుని మా గిరిజన విద్యార్థిని విద్యార్థులకు పరికరాలను అందించడం ద్వారా విద్యార్థులు పరిజ్ఞానాన్ని పెంపొందించుకొనుటకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు ఎంచుకున్న భాషపై డిజిటల్ విషయ పరిజ్ఞానం తెలుసుకోనుటకు,నేర్చుకొనుటకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.ఈ సందర్భంగా బి.ఈ.ఎల్. భారత ఎల్రక్టానిక్స్ లిమిటెడ్ సంస్థ జనరల్ మేనేజర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ మా సంస్థ తరపున అందించే డిజిటల్ క్లాస్ రూమ్ పరికరాల వల్ల విద్యార్థులకు భాష నైపుణ్యాల అవగాహన ఎంతగానో తోడ్పడుతుందని మరియు భవిష్యత్తులో ఈ యొక్క పరికరాల ఉపయోగము వల్ల విద్యార్థులు ఎంచుకొనున్న సబ్జెక్టులో విషయ అవగాహన తోడ్పడుతుందని అన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో స్కూల్ నెట్ ఇండియా లిమిటెడ్ సంస్థ అకాడమిక్ మేనేజర్ నర్సింగ్ దాస్ తొమ్మిది ఆశ్రమ పాఠశాలల హెడ్మాస్టర్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు డిజిటల్ క్లాస్ రూమ్ పరికరాల ఉపయోగం పై ప్రదర్శించి శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏటూరునాగారం డిడి జనార్ధన్, ఏటిడిఓ అజయ్ కుమార్, ఏసీఎంవో కోడి రవీందర్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎస్.రమాదేవి, మహిళా జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఉపాధ్యాయులుబి ఈ ఎల్ సంస్థ సిబ్బంది, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో కలెక్టర్ విస్తృత పర్యటన

**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధికి, గద్దెల పునర్నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి మేడారం జాతర నిర్వహణ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంగతి తెలిసిందే.ఇప్పటికే ఆలయ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నా, కీలకమైన శాఖలలో అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రహరీ గోడ,ఉప ఆలయాల నిర్మాణాలలో నాణ్యత లోపించిందని ఆరోపణలు స్థానికంగా వినబడుతున్నాయి. అంతేకాకుండా నాలుగు వరసలుగా రహదారి వెడల్పుకి చేపట్టిన పనులలో కూడా అధికారుల పర్యవేక్షణ కొరవడుతోందని సమాచారం.

**మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం మేడారంలో విస్తృతంగా పర్యటించారు.సమ్మక్క సారలమ్మ దేవాలయం పునర్నిర్మాణ పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం సకాలంలో పూర్తి చేయాలనిజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులపై కలెక్టర్ ప్రతి పని వివరాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. సంబంధిత శాఖ చేపట్టిన పని ఎన్ని రోజులలో పూర్తి చేస్తారని, ఇంజనీర్ అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క సారలప్రాకార మండపం,గద్దెల ఆవరణలో జరుగుతున్న పనులన్నీ పూర్తి స్థాయిలో నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

**మేడారం చేరుకున్న రాతి స్తంభాలు**

ఆదివాసి సాంప్రదాయాలకు ప్రతీకగా, సమ్మక్క సారలమ్మ పూజారులు, ఆదివాసీ సంఘాల పెద్దలు ప్రముఖుల సలహాలు సూచనలతో మేడారం మాస్టర్ ప్లాన్ తో సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణం మరింత అభివృద్ధి కానుంది. ఆలయంలో ముఖ్య ప్రాకారాలు రాతి స్తంభాలతో పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు చేసి మేడారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ పూజార్ల సమక్షంలో మాస్టర్ ప్లాన్ ఆవిష్కరించారు. మేడారం సమ్మక్క సారలమ్మల విశిష్టత మరో వెయ్యేళ్ల చరిత్రలో నిలిచేలా అభివృద్ధి పనులు చేయబడతామన్నారు. ఈ క్రమంలో ఆలయ పున్నర్ నిర్మాణంలో రాతి కట్టడాలలో ప్రధాన భూమిక పోషించే రాతి స్తంభాలు శుక్రవారం మేడారం చేరుకున్నాయి. రాతి కట్టడాలకు ఉపయోగించే రాళ్ళను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. జాతర ప్రారంభానికి సమయం అతి తక్కువగా ఉన్నందున పునర్నిర్మాణ పనుల్లో వేగం పెంచి, నాణ్యతతో పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈఓ వీరస్వామి, ఐటిడిఏ ఏపిఓ వసంత రావు, ఆర్ అండ్ బి, పి ఆర్, ఆర్ డబ్ల్యు ఎస్, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతర జాతీయ గీతం సామూహికాలాపన కార్యక్రమాన్ని చేపట్టిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 7.





శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలో కలెక్టర్ కార్యాలయ సిబ్బందితోపాటు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో వందేమాతరం జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని వందే మాతర జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ రోజు చారిత్రక దినమని, బాధ్యతగల పౌరులుగా ప్రతి ఒక్కరి మనసులలో నిలిచిపో తుంది వందేమాతర గీతానికి మరోసారి దేశవ్యాప్తంగా ఒక గుర్తింపు రావడానికి ఇది మంచి అవకాశమని అన్నారు.వందేమాతర జాతీయగీతం కలెక్టర్ కార్యాలయం తో పాటు, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ,సంస్థలు, విద్యా సంస్థల్లో పాడడం జరిగిందని తెలిపారు. జాతి, మత, కుల, ప్రాంతీయ భావన లేకుండా, దేశానికి మంచి గుర్తింపు వచ్చేలా వందేమాతర జాతీయ గీతం సామూహిక ఆలాపన ఉపయోగపడుతుందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వందనం "వందేమాతరం"

**(మొదటి పేజీ తరువాయి..)**

పిలుపు మేరకు భారతీయ పౌరులు ఏకతాటి పైకి వచ్చి సలాం చేశారు. ఎందరో మహానుభావులు స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తి ఇచ్చిన, మన హృదయాల్లో దేశభక్తిని వెలిగించిన వందే మాతరం గేయానన్ని పండగల జరుపుకున్నారు. సకలం కల్పించిన భరతమాత తల్లికి కృతజ్ఞతలు తెలిపే వందేమాతరం గీతంతో ఋణం తీర్చుకున్నారు.ే గయమా సలాం వందేమాతరం గేయమా నీకు సలాం అని నమస్కరించిన భారతదేశం పౌరులు గేయ చరిత్రను స్మరించుకున్నారు. శుక్రవారంతో నూట యాభై ఏళ్ళు పూర్తి చేసుకున్న ఈ గేయాన్ని 1875లో బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఆ రోజుల్లో ఈ పాటను పాడటం అంటే బ్రిటిష్ పాలకులకు ఎదురు నిలబడటం అన్నమాట. మన స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వీరులు ఈ గేయాన్ని గట్టిగా పాడుతూ, దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించారు. అందుకే ఈ రెండు పదాలు వందే మాతరం భారతీయ పౌరులకు ఎప్పుడూ గర్వ కారణం. ప్రభుత్వం పెద్దపీఠ్రభుత్వం ఈ శతాబ్ది వేడుకలకు పెద్దపీట వేసి దేశవ్యాప్తంగా నిర్వహించడం ప్రతీ పౌరుడు గర్వంగా ఫీల్ అవుతున్నాడు. మన దేశంలో ప్రతీ కార్యాలయం, ప్రతీ పాఠశాల, ప్రతీ గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం. మన భారతదేశం మన తల్లి అలాంటి తల్లి మనకు అన్నీ ఇచ్చింది గాలి, నీరు, నిప్పు, నేల, పుడమి, సంస్కృతి, గౌరవం ఇంకనూ ఎన్నో కల్పించింది. అలాంటి తల్లికి వందనము చేసే పుణ్యక్షణం వందే మాతరం గీతాలాపన అంటే ఓ తల్లీ మాతృభూమి నీకు నమస్కారం అంటూ సెలవు తీసుకున్నారు.

## రామప్పను దర్శించుకున్న కేంద్ర నీతి అయోగ్ అధికారులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రబారి వాణిజ్యం పరిశ్రమల శాఖ సెక్రెటరీ అన్వేష్ కుమార్ లు దర్శించుకున్నారు. వారికి దేవాలయ పూజారులు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాలయ చరిత్రను గైడ్ గోరంట్ల విజయ్ ద్వారా తెలుసుకున్న అధికారులు మాట్లాడుతూ రామప్ప దేవాలయంలో పురాతన శాస్త్రీయత గొప్పగా ఉందని కొనియాడారు. ఇట్టి దేవాలయాన్ని మరో మారు దర్శించుకుని శాస్త్రీయత పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి డి వెంకటనారాయణ, ఏ పీ వో రాజు, నీతి అయోగ్ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్ ఏలూరి విక్రమ్, తదితరులు ఉన్నారు

## ధాన్యం కొనుగోలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

తిప్పర్తి నవంబర్ 7 ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం ఆయన తిప్పర్తి మండలం కేశరాజు పల్లి లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. 17!! తేమతో, తాలు,తరుగు లాంటివి లేకుండా నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, జాప్యం చేయవద్దని, వర్షం వచ్చినట్లయితే ధాన్యం తడిసిపోయేందుకు అవకాశం ఉంటుందని ,అందువల్ల ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన ఇదే మండలం అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న వెంకటేశ్వర రైస్ మిల్లు ను తనిఖీ చేసి మిల్లులో ఖరీఫ్ ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియ పరిశీలించారు. ఎలాంటి జాప్యం లేకుండా మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలని, ఇందుకుగాను అవసరమైన హమాలీలు, స్థలాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని, తరుగు, తాలు పేరిట, తూకం పేరిట రైతులను ఇబ్బంది పెట్టవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం లో కోత విధించవద్దని చెప్పారు. అనంతరం అదనపు కలెక్టర్ ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, తదితరులు ఉన్నారు.

# బిసి రిజర్వేషన్ల విషయంలో ప్రధానిజోక్యం చేసుకోవాలి

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 7 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జోక్యం చేసుకోవాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు అభిప్రాయం వ్యక్తంచేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ రిజర్వేషన్ల విషయంలో ప్రధానమంత్రి జోక్యం చేసుకోవాలని అక్టోబర్ 27న మేము వ్రాసిన లేఖకి ప్రధానమంత్రి కార్యాలయం స్పందించటాన్ని స్వాగతిస్తున్నాం. రిజర్వేషన్ల విషయంలో అవసరమైన తగు చర్యలు చేపట్టడానికి మేము రాసిన లేఖని బలహీన వర్గాల సంక్షేమ శాఖకు పంపుతున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలియజేయటాన్ని స్వాగతిస్తున్నాం. ప్రధానమంత్రి చొరవ భారత ప్రభుత్వం జోక్యంతోనే మహిళా రిజర్వేషన్ల బిల్లుకి, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకి, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల బిల్లుకి పరిష్కారం దొరికింది కాబట్టి బీసీ రిజర్వేషన్ల విషయంలో కూడా భారత ప్రధానమంత్రి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పనిచేయడం ద్వారానే రిజర్వేషన్లు సాధ్యమవుతాయని అభిప్రాయపడినారు. రిజర్వేషన్ల సాధనకి రాష్ట్ర ప్రభుత్వం కూడా బలమైన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని అభిప్రాయం వ్యక్తంచేశారు. సమావేశంలో బీసీ జాక్ రాష్ట్ర కన్వీనర్ ధారబోయిన సతీష్, బీసీ ఐక్య కులాల వేదిక రాష్ట్ర చైర్మన్ సోమిడి అంజన్ రావు, బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ ఎదునూరి రాజమౌళి, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్, కేయూ బీసీ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, పూలే న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు కేదల ప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ దామెరకొండ కొమరయ్య, బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మపురి రామారావు, బిఎల్ఎఫ్ నేత ఐతం నగేష్, బీసీ జాక్ జిల్లా కన్వీనర్ చిన్నాల యశ్వంత్ యాదవ్, బీసీ నాయకులు కందికొండ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## వందేమాతరం గీతం మన ఐక్యతను దేశభక్తిని ప్రతిబింబిస్తుంది

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 7 ప్రభాతవార్త :




వందేమాతరం గీతం మన ఐక్యతను, దేశభక్తిని ప్రతిబింబిస్తుందని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో నిర్వహించిన "సామూహిక వందేమాతరం గీత ఆలాపన" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు, పరిశోధకులు, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, ఎన్‌సీసీ కేడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ భావన పెంపొందించడంలో, బ్రిటిష్ దురహంకారానికి వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేయడంలో, దేశాన్ని జాగృతం చేయడంలో "వందేమాతర్మ్ గీతం కీలక పాత్ర పోషించింది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య రాజేందర్ కట్ల, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా, విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని విభాగాలు, కళాశాలలు, కార్యాలయాల్లోనూ ఉద్యోగులు, విద్యార్థులు సామూహికంగా "వందేమాతరం" గీతాన్ని ఆలపించారు.

## వందేమాతర గీతం అందరికీ స్ఫూర్తి

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 7 ప్రభాతవార్త :



వందేమాతరం గీతం ఆవిర్భావ సందర్భంగా సుబేదారి యూనివర్సిటీ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు అందరూ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ యూత్ ఆఫీసర్ డాక్టర్ బైరి నిరంజన్ మాట్లాడుతూ బంకింగ్ చంద్రవటర్జీ రాసిన గీతం ప్రపంచంలోని చాలాదేశాలకు ఆదర్శప్రాయం అయ్యిందని ఇలాంటి దేశభక్తి గీతాలు వారివారి దేశాలకు అనుకూలంగా గీతాలు రాయడానికి గొప్ప సంకల్పాన్ని ఉత్తేజాన్నిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్, డాక్టర్ ఈ రాజు, డాక్టర్ రమాదేవి, డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ రాంబాబు, డాక్టర్ నరేందర్, డాక్టర్ కిరణ్, డాక్టర్ సుధీర్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సరిత, డాక్టర్ రజిత, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ నవీన్, డాక్టర్ మురళి, నిరంజన్, కేశవ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

### దాసరపు సారన్న మాదిగ వరంగల్ జిల్లా అధ్యక్షులు

వరంగల్ సిటీ నవంబర్7 ప్రభాతవార్త



హాలో దళిత చలో ఢిల్లీ మహాధర్నా ను విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా అధ్యక్షులు దాసరపు సారన్న మాదిగ కోరారు. శుక్రవారం కాశిబుగ్గ సెంటర్లో మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ వరంగల్ జిల్లా అధ్యక్షులు దాసారపు సారన్న మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి రాష్ట్ర అధ్యక్షులు బొక్కల వెంకట స్వామి మాదిగ మీడియా సమావేశం లో మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయవాది బి ఆర్ గవ్వాయి మీద జరిగినటువంటి దాడిని తీవ్రంగా ఖండించారు. దాడికి వ్యతిరేకంగా ఈ నెల నవంబర్ 20 న ఢిల్లీ లో జరిగే హాలో దళిత చలో ఢిల్లీ మహా ధర్నా పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో జరిగే మహాధర్నా కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని దాడికి వ్యతిరేకంగా తెలుపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎద్ల సమ్మయ్య మాదిగ, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల స్వరాజ్ మాదిగ, రాష్ట్ర సీనియర్ నాయకులు సింగారపు చిరంజీవి మాదిగ, పెండ్యాల కొమురయ్యా మాదిగ, వరంగల్ జిల్లా నాయకులు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మోతె సాయి మాదిగ, గీసుకొండ మండల అధ్యక్షులు తక్కలపల్లి రాజశేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు మరియు విస్తరణ పై అవగాహన సదస్సు

గీసుకొండ నవంబర్ 7 ప్రభాతవార్త.



ఈరోజు గీసుకొండ లో ఉద్యాన శాఖ, సహకార శాఖ మరియు రామ్ చరణ్ ఆయిల్ ఫామ్ ఇండస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో మండలంలోని రైతు రామ్ రెడ్డి ఆయిల్ ఫామ్ తోటలో జిల్లాలోని సహకార శాఖ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు, క్షేత్రస్థాయి అధికారులకు ఆయిల్ ఫామ్ సాగు, విస్తరణ గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి సదస్సులో జిల్లా సహకార సంఘం అధికారి ఖీనిర్మలఖీ మాట్లాడుతూ జిల్లాలోని 28 సహకార సంఘాలకు ప్రభుత్వం ఒక్కో సంఘానికి 100 ఎకరాల చొప్పున మొత్తం 2800 వందల ఎకరాలు లక్ష్యంగా చూపడం జరిగింది. దీని పై అధికారులు రైతుల కు అవగాహన కల్పించి మూడు నెలల్లో ఈ లక్ష్యాన్ని పూర్తి చేయాలని చెప్పారు. దీనిపై జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు అనువైన నేలలు గురించి సబ్సిడీ మొక్కకి 20 రూపాయలు, డ్రిప్ సబ్సిడీ 90!! బీసీలకు, 100!! సబ్సిడీ ఎస్సీ మరియు ఎస్టీలకు ఇస్తుందని ఆయిల్ ఫామ్ సాగులో లాభాలు సస్యరక్షణ, అంతర పంటలు కోకో మరియు వక్క యొక్క లాభాలు, ఆదాయాలు రైతులు పండించిన ఆయిల్ ఫామ్ గెలలు కొనుగోలు కచ్చితంగా ప్రభుత్వం నిర్ణయించిన రేటు ఇస్తారని పంటకు ప్రత్యేక చట్టం ఉందని ఈ చట్ట ప్రకారం పంట కొన్న 14 రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తారని చెప్పారు. ఆయిల్ ఫామ్ పంట ఒక్కసారి నాటితే 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందని ఈ పంటకు ఎలాంటి కోతుల బెడద, చీడపీడల బెడద ఉండదని ఆయిల్ ఫామ్ సాగు చేసే ప్రతి ఎకరానికి 4200 రూపాయలు ప్రభుత్వం ప్రోత్సాహకంగా ఇస్తుందని, రైతులకు అవగాహన కల్పించారు. లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఇట్టి సదస్సులో జిల్లా సహకార శాఖ అధికారి, జిల్లా ఉద్యానవన అధికారి, రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ జి.ఎం. సతీష్ నారాయణ ఉద్యాన వన అధికారులు రాకేష్, తిరుపతి, జ్యోతి, తరుణ్ విస్తరణ అధికారులు, జిల్లా ప్రాథమిక సంఘం కార్యదర్శులు, క్షేత్రస్థాయి అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరంలో శ్రమదానం

భీమదేవరపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త:



ఏ కె వి ఆర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరంలో శ్రమదానం చేశారు. శుక్రవారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వాలంటరీ ముస్తాపూర్, చంటయ్యపల్లి, గ్రామాలలో రోడ్లపై ఉన్న చెత్తాచెదారం తొలగిస్తూ, చెట్ల కొమ్మలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిట వదలు భారతి అధ్యాపకులు 150 మంది ఎన్ఎస్ఎస్ వాలంటరీ తదితరులు పాల్గొన్నారు

## కేయూ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 7 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయంలో వివిధ అభివృద్ధి పనుల కోసం వైస్ చాన్స్‌లర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతో కలిసి శంకుస్థాపనలు నిర్వహించారు. దూరవిద్య కేంద్ర ప్రాంగణంలో మొదటి అంతస్తులో ఏర్పాటు చేయనున్న దూరవిద్య కేంద్రపరిపాలన భవన నిర్మాణానికి రూ. 2కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో సంచాలకులు ఆచార్య బి. సురేష్‌లాల్, అలాగే పరీక్షల విభాగంలో రూ.1.67కోట్ల అంచనా వ్యయంతో స్ట్రాంగ్ భవన నిర్మాణానికి పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల సమక్షంలో శంకుస్థాపనలు జరిగింది. విశ్వవిద్యాలయ అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి తెలిపారు, ఈ నిర్మాణాలు విశ్వవిద్యాలయ అభివృద్ధికి కీలకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు డాక్టర్ బి. రమ, డాక్టర్ ఎన్. సుదర్శన్, డాక్టర్ చిర్రా రాజు, ఆచార్య మల్లం నవీన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.






# విద్యాశాఖ సమాచారాన్ని సిద్ధం చేసుకోవాలి

## జిల్లా విద్యాధికారి రాజేందర్

**మహాముత్తారం, నవంబర్ 7, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామాన్ని నేటి నుంచి 15 వరకు ఆల్ ఇండియా సర్వీస్ ట్రైని ఉద్యోగులు ఫీల్డ్ స్టడీ, రీసెర్చ్ కార్యక్రమంలో భాగంగా రావడం జరుగుతుందని ముఖ్యంగా ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో కేంద్ర రాష్ట్ర పథకాల ద్వారా అమలుతున్న విద్యా కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తారని కాబట్టి అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు పూర్తి సమాచారంతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్రమల్ల రాజేందర్ కోరారు. అందులో భాగంగా ములుగుపల్లి ఉన్నత పాఠశాలను సందర్శించి ప్రాథమిక



పాఠశాల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి తగు సలహాలు సూచనలు చేశారు. ఆల్ ఇండియా ట్రైనింగ్ సర్వీస్ ఉద్యోగులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామాన్ని ఎంచుకోవడం జరిగిందని, వారి ఫీల్డ్ స్టడీలో భాగంగా ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న కార్యక్రమాలను తెలుసుకోవడం జరుగుతుందని కాబట్టి ఉపాధ్యాయులు అందరూ వాటికి సంబంధించి డేటాను సిద్ధం చేసుకుని వారికి సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్ తగిన విధంగా సలహాలు సూచనలు చేశారు. ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు సకరం నాయక్, భూపాలపల్లి మండల విద్యాధికారి దేవానాయక్, డిసిఈబి అదనపు కార్యదర్శి చల్లా కిషన్ రెడ్డి, ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్, అనిల్ నాయక్, కామిడి సతీష్ రెడ్డి, ఎస్ చంద్రకళ, జి సుధాకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొంకల గీతారెడ్డి, సంపంగి సదయ్య, పాపిశెట్టి నాగరాజు, కుత్తాటి రాజయ్య, పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త**



కాటారం మండలంలోని ఏవీఎస్ ఫంక్షన్ హాల్ లో గౌని సుధాకర్ గౌడ్ కుమార్తె మాధురి – అరవింద్ కుమార్ గౌడ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆశీర్వదింప జేశారు. అదేవిధంగా కొత్తపల్లి గ్రామంలో మంథని భవాని– సతీష్ గార్ల పుత్రికలు శిరిని, ఇషికల కర్ణవేదన మహోత్సవం లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్, టిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్, కొండ గొర్ల వెంకటస్వామి, గాలి సదవలి, మానేం రాజబాబు, శ్రీ లక్ష్మి ్మ చౌదరి, మాదాసు మొండయ్య, ఉప్పు సంతోష్, అత్కూరి బాలరాజు, సకినాల ప్రశాంత్, కొండపర్తి రమేష్ (రవి), చీమల వంశీ, పైడాకుల మహేందర్, వంగల రాజేంద్ర చారి, రజాకర్, శ్రీరాముల రజనీకాంత్, జిముడ వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ పోటీలలో ద్వితీయ బహుమతి

**కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త**



కాటారం మండలం కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు ఈ .ఓం రెడ్డి , దుర్గాప్రసాద్ లకు గురువారం హైదరాబాద్ లో జరిగిన రాష్టస్థాయి కళా ఉత్సవ్ 2025 విజువల్ ఆర్ట్స్ గ్రూప్ 2డి ట్రైబల్ టాయ్స్ మేకింగ్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్టస్థాయి ద్వితీయ బహుమతి మరియు 3000 రివార్డు సాధించారు .రాష్టస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఈ. ఓమిరెడ్డి, బి. దుర్గాప్రసాద్ లను కళాశాల ప్రిన్సిపల్ హెచ్. రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, బలరాం, నీలిమ, శ్రీనివాస్, రాజయ్య, రాజు, ఆర్ట్ టీచర్ ఆడెపు రజినీకాంత్, కళాశాల అధ్యాపకులు సంపత్, నాగమణి, సంపత్ లు విద్యార్థులను అభినందించారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దండు రమేష్

**మల్హర్ రావు, నవంబర్ 7, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా భావిస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర ఈజీసి కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ పాల్గొన్నారు.రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష ్యంగా షేఖ్ పేట,టోలి చౌక్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగిందని దండు రమేష్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో ఉన్నాయని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో భారీ మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# డేంజర్ జోన్ లోని ఇండ్లను సేకరించండి

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ను కోరిన దండు రమేష్

**మల్హర్ రావు, నవంబర్ 7, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో టీఎస్ జెన్కో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపరితల బొగ్గు గనులలో భూములు కోల్పోయి డేంజర్ జోన్ లో నివసిస్తున్న ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించాలని, డేంజర్ జోన్ లోని ఇండ్లను త్వరగా సేకరించాలని కోరుతూ రాష్ట్ర ఈజిసి కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ను వారి అధికారిక నివాసం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దండు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రిని కలిసి తాడిచెర్ల టీఎస్ జెన్కో డేంజర్ జోన్ లో నివాసముంటున్న ప్రజలు పడుతున్న కష్టాలు,కూలడానికి సిద్ధంగా ఉన్న ఇలు, కూలిన నివాస గృహాల ఫోటోలు, వివరాలు నివేదిక రూపంలో అందజేయడం జరిగిందని తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కు మల్లు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఇచ్చినట్లు దండు రమేష్ తెలిపారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జాతీయ గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన విశేష సందర్భంగా వందేమాతరం గీతాలాపన కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన జాతీయ గేయం "వందేమాతరం" సామూహిక గీతాలాపన కార్యక్రమం శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బంకిమ్‌చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్ తో హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ దేశభక్తి ఉద్దేశంతో సామూహికంగా "వందేమాతరం" గీతాన్ని ఆలపించారు. జిల్లా అదనపు ఎస్పి ఈ సందర్భంగా మాట్లాడుతూ."భారతదేశ స్వాతంత్ర్య సమరంలో వందేమాతరం గేయం అనేకమందిలో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు. ఈ గేయం దేశభక్తి, ఐక్యత, త్యాగం వంటి విలువలను ప్రతిబింబిస్తుందన్నారు. ప్రతి భారతీయుడు వందేమాతరం గేయాన్ని గర్వంగా ఆలపించాలి" అని పేర్కొన్నారు. ఆర్ఐ (అడ్మిన్) రత్నం, ఆర్ఐ పూర్ణచందర్, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కళా ఉత్సవాలలో ప్రతిభ కనబరిచిన కాటారం విద్యార్థులు

**కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త**

ఈ నెల 6 గురువారం రోజున హైదరాబాదులో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి 33 జిల్లాల కళా ఉత్సవాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా తరఫున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం బాలికలు విజ్ఞజ, కీర్తన, శ్రావణి, బృందం ఉత్తమ ప్రతిభ కనబరిచి బంజారా సంస్కృతి సాంప్రదాయ డప్పు నృత్యాన్ని ప్రదర్శించి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు మొట్టమొదటిసారి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రోత్సాహక ప్రథమ బహుమతిని పథకాలు సాధించడం జరిగిందని తెలియజేశారు. వీరికి రాష్ట్ర నాయకులు బహుమతి, ప్రశంసా పత్రాలను, పతకాలను అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా తరఫున ఉత్తమ బంజారా డప్పు నృత్య ప్రదర్శన ప్రదర్శించి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకు వచ్చినటువంటి కాటారం



ఉన్నత పాఠశాల బాలికలను జిల్లా విద్యాధికారి ముద్రమళ్ళ రాజేందర్ , జిల్లా కళా ఉత్సవ కమిటీ డైరెక్టర్, ఏఎంఓ లక్ష్మణ్ ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. కాటారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు సోమలింగం, సీనియర్ ఉపాధ్యాయులు సమ్మయ్య, విద్యార్థులను గైడ్ టీచరుగా వ్యవహరించిన తెలుగు ఉపాధ్యాయుడు భానోతురాజు నాయక్, వ్యాయామ ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి ్మని ఉపాధ్యాయులు, విద్యార్థి బృందం, గ్రామ ప్రజలు అభినందించి సత్కరించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పద్మజ, సతీష్, రజిత, కవిత, సుజాత శ్రీధర్, వెంకటస్వామి, దివాకర్, సద్గుణ సాగర్, జుబేదా లు అభినందించారు.

## ఘనంగా వందేమాతరం గీతం ఆలాపన

**-తాసిల్దార్ ముప్పుకృష్ణ**

నల్లబెల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త




మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం వందేమాతరం గీతం ఘనంగా ఆలపించారు. ఈ సందర్భంగా స్థానిక తాసిల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ. వందేమాతర గీతం రచించబడి 150 సంవత్సరాలు ఆయన గుర్తు చేశారు. ఈ గీతం బంకిం చంద్ర చటర్జీ అనే మహాకవి 1882 సంవత్సరంలో ఆనందమఠం అనే నవలలో రచించి పొందుపరిచారు. ఈ నేపథ్యంలో ఈ గీతం స్వతంత్ర పోరాట ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తినిచ్చిందని దీంతో స్వాతంత్రం సిద్ధించిన తర్వాత భారత జాతీయ జాతీయ గీతాలలో ఒకటిగా నిలిచిందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 10 గంటలకు తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో సిబ్బంది ముక్తకంఠంతో ఈ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది తోపాటు రేషన్ డీలర్లు స్థానికులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు, మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది వందేమాతర గీతాన్ని ఆలపించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నల్లబెల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన అలనాటి లైసెన్స్ కాంట్రాక్టర్ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అందరికీ సుపరిచితుడు పిట్టల మల్లయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పరామర్శించడంతోపాటు మృతదేహం ముందు ఘన నివాళి అర్పించారు. అనంతరం శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పెంతల.కొమరారెడ్డి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాహుసింగ్ నాయకులు రమేష్ తదితరులు ఉన్నారు.

## దుగ్గొండిలో వందేమాతర గీత ఆలపన

దుగ్గొండి, నవంబర్ 7, ప్రభాతవార్త

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో వందేమాతర గీత ఆలపన చేశారు. భారత దేశ స్వాతంత్ర్య సమరంలో జాతిని జాగృతం చేసిన వంద మాతర గీతానికి 150 ఏండ్లు నిండాయి. ఈ సందర్భంగా మండల కేంద్రం హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్వో నాగేశ్వర్‌రావు సిబ్బందితో ఉపాధ్యాయులు పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని అందించి గీతాలాపాన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, సుశీల, సునిత, కిరణ్‌కుమార్, జుమ్మిలాల్, మధుసూదన్, డీటీ ఉమారాణి, ఆర్ఐ రాంబాబు, మల్లయ్య, పోలీసులు రంజిత్‌కుమార్, డీటీవో శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ శ్రీదేవి, మురళి, రాజేందర్, శరత్‌కుమార్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.



# చర్యలు తీసుకోక రెవెన్యూ అధికారుల జాప్యం

చెన్నారావుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త



స్మశాన వాటిక స్థలం అన్యాక్రాంతం పై చర్యలు తీసుకోక రెవెన్యూ అధికారులు జాప్యం చేస్తున్నారని మండల కేంద్రంలోని చెన్నారావుపేట కాలనీ వాసులు అన్నారు. ఈ మేరకు గ్రామ పెద్దలు బర్ల దేవదాను ఆధ్వర్యంలో శుక్రవారం సమవేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నారావుపేట కాలనీని కలెక్టర్ ఫార్మింగ్ సొసైటీ ద్వారా ప్రభుత్వం ఒక్కొక్కరికి నాలుగు ఎకరాల 13 గుంటల చొప్పున భూమిని కేటాయించిందన్నారు అప్పటినుండి నేటి వరకు వ్యవసాయం చేస్తూ జీవించుకుంటూ అదే ప్రభుత్వం కేటాయించిన స్మశాన వాటిక స్థలం సుమారు ఐదు ఎకరాలు ఉందన్నారు అట్టి భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొని వ్యవసాయం చేస్తున్నారన్నారు ఇదే విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు నాలుగు నెలలు కావస్తున్న చలనం లేదన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొంకటి రమేష్, కన్నం ప్రభాకర్, కేశపాక ఏలియా,బర్ల స్వామి, సాదు నర్సింగరావు,బొమ్మ కంటి రాజు, ఎమ్మార్పీఎస్ డివిజన్ నాయకులు ఆకులపల్లి ఉప్పలయ్య, యువజన సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి అనిల్, ఉపాధ్యక్షుడు జంగిలి రాజేష్, కొంకటి రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాలి

చెన్నారావుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త




గ్రామాలలో నెలకొన్న సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. చెన్నారావుపేట ఎంపీడీవోకి ఎంసిపిఐ యు ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని శుక్రవారం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నెలకొని ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని గ్రామాలకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని అన్నారు రోడ్లు, సైడ్ కాలువలు, వీధిలైట్లు , స్మశాన వాటికలు , విలేజ్ పార్కులు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామాలలో అధిక వర్షాల వల్ల దోమలు విపరీతంగా ఉన్నాయని దోమల మందు పిచికారి చేయాలని అలాగే సైడ్ డ్రైనేజీలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అన్నారు. పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తీసే విధంగా చూడాలని అన్నారు. అలాగే గ్రామాలలో కోతులు, కుక్కలు, బెడద నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.

## రాష్ట్రస్థాయి కళా ఉత్సవ పోటీలలో ద్వితీయ బహుమతి

కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త



కాటారం మండలంకేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు ఈ .ఓం రెడ్డి , దుర్గాప్రసాద్ లకు గురువారం హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ 2025 విజువల్ ఆర్ట్స్ గ్రూప్ 2డి ట్రైబల్ టాయ్స్ మేకింగ్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి మరియు 3000 రివార్డు సాధించారు .రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఈ. ఓమిరెడ్డి, బి. దుర్గాప్రసాద్ లను కళాశాల ప్రిన్సిపల్ హెచ్. రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి ,జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, బలరాం, నీలిమ, శ్రీనివాస్, రాజయ్య, రాజు, ఆర్ట్ టీచర్ ఆదెపు రజినీకాంత్ ,కళాశాల అధ్యాపకులు సంపత్, నాగమణి, సంపత్ లు విద్యార్థులను అభినందించారు.

## పథకాలు సాధించిన వారికి అభినందన

భూపాలపల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త



నవంబర్ 4,5 తేదీలలో జరిగిన సింగరేణి కంపెనీ లెవల్ కల్చరల్ పోటీలలో భూపాలపల్లి ఏరియా లోని ఉద్యోగులు పతకాలు సాధించారు. అందుకు గాను భూపాలపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జియం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి శాల్వ కప్పి బహుమతులను అందచేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ముందుగా పతకాలు సాధించి ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. అలాగే సింగరేణి ఉద్యోగులు తమ విధులు నిర్వర్తించడంలోనే కాకుండా క్రీడలలోనూ అత్యుత్తమ ప్రతిభ చాటడం గర్వించదగిన విషయం అని అన్నారు. సంస్థ తరపున క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అన్ని విధాల సాయం అందజేయడం కొనసాగుతుందని తెలిపారు. యువ ఉద్యోగులు మరియు మహిళా ఉద్యోగులు వీరిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు రావాలని తెలియ జేశారు . !!పతకాలుసాధించిన ఉద్యోగుల వివరాలు. అడిచర్ల శ్రీనివాస్ ప్రధమ స్థానం లో కూచిపూడి నృత్యంలో విజేతగా నిలువగా, రెండు ద్వితీయ స్థానం లో జానపద నృత్యం మరియు ఖవ్వాలి లో బహుమ తులు సాధించారు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ కాపూరి మారుతి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్వ శ్రీనివాస్, మరియు కళాకారులు పాల్గొన్నారు.

## టిఆర్పి లో పలువురు చేరిక

భూపాలపల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త



భూపాలపల్లి లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో టీఆర్పీ పార్టీలో పలువురు చేరారు.జిల్లాలో ఎలక్ట్రిషన్ యూనియన్ నుండి జిల్లా అధ్యక్షుడిగా కంకల అశోక్ ను టిఆర్పి పార్టీలో రవి పటేల్ నియమించారు.జిల్లా వర్తక వ్యాపార జిల్లా అధ్యక్షుడిగా టిఆర్పి పార్టీ నుండి అనుమాల శ్రీనివాస్ ను రవి పటేల్ నియమించడం జరిగింది.అనంతరం పార్టీలో చేరిన అశోక్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో ఎన్ని ప్రభుత్వాలు మారినా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ జీవితాలు ఇంతవరకు ఏ మార్పు చెందలేదు స్వతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అయినా రాజ్యాంగం అమలై సంక్షేమ పథకాలు కూడా సామాన్య ప్రజలకు ఇంతవరకు అందడం లేదు, కనుక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నది. సబ్బండ వర్గాలకు న్యాయం జరిగే విధంగా ఉండాలని కానీ ఈ రాష్ట్రం బలిసిన వాళ్ల చేతుల్లోనే బంది అయింది ఆ సంకెళ్లను విడిపించడం కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీలో క్రియాశీలకంగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి 2028లో టిఆర్పి పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం కార్యకర్త నుండి కష్టపడి పనిచేసి మన జెండా ఎజెండా గడప గడపకు తీసుకెళ్లడంలో మా వంతు కృషి చేస్తామని పార్టీలో చేరిన అశోక్ శ్రీనివాస్ అన్నారు. రవి పటేల్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఎక్కడ కష్టమొచ్చినా కూడా టిఆర్పి పార్టీ ముందుంటుంది ప్రజా సమస్యల పైన పోరాడుతూ ప్రజల మధ్యలో ఉంటూ మన పార్టీ జెండా ఎజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ విధి విధానాలకు అనుగుణంగా పనిచేస్తూ రాబోవు 2028 మనం రాజ్యాధికారం సాధించుకొని తీన్మార్ మల్లన్న ముఖ్యమంత్రిని చేసే వరకు పోరాడాలని రవి పటేల్ అన్నారు. టిఆర్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్, జిల్లా నాయకులు జినకల శ్రీను, ఇనుగాల ప్రణీత్, రొడ్డ శ్రీనివాస్, శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఉన్న సవాళ్లను గుర్తించండి

నీతి ఆయోగ్ కేంద్ర ప్రభారీ అధికారి, డిప్యూటీ సెక్రటరీ, వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ అన్వేష్ కుమార్. అభివృద్ధి సాధించడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచన. ప్రజల జీవితాల్లో త్వరితగతిన మార్పు తీసుకురావాలని ఆదేశాలు.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం కన్నాయిగూడెం బ్లాక్ కార్యక్రమంపై కేంద్ర ప్రబరీ అధికారి నీతిఆయోగ్ వాణిజ్య, పరిశ్రమల శాఖ డిప్యూటీ సెక్రటరీ అన్వేష్ కుమార్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కన్నాయిగూడెం బ్లాక్ అభివృద్ధిని కొలవడానికి ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం నిర్దేశించిన ఐదు ప్రధాన రంగాలలో సాధించిన ప్రగతిని అడిగి తెలుసు కున్నారు. ఆరోగ్యం, పోషకాహారం. గర్భిణీ స్త్రీలకు ప్రథమ త్రైమాసికంలో నమోదు, సంస్థాగత ప్రసవాలు, పిల్లల్లో పోషకాహార లోపం తగ్గింపు, అంగన్వాడీ కేంద్రాల్లో సదుపాయాల లభ్యత వంటి అంశాలను సమీ క్షించారు. వ్యవసాయం, అనుబంధ సేవలు.కిసాన్ క్రెడిట్ కార్డు పంపిణీ, సూక్ష్మ నీటిపారుదల విస్తీర్ణం,సాయిల్ హెల్త్ కార్డుల జారీ, పశువులకు టీకాలు వేసే కార్యక్రమాలపై దృష్టి సారించారు.ప్రాథమిక మౌలిక సదుపాయాలు.ప్రతి ఇంటికి కుళాయి నీటి కనెక్షన్, ఓపెన్ డెఫెకేషన్ ఫ్రీ ప్లస్ గ్రామాల ప్రకటన, భారత్‌నెట్ కనెక్టివిటీ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గృహాల నిర్మాణ పురోగతిని పరిశీలించారు.సామాజిక అభివృద్ధి.స్వయం సహాయక బృందాలకు రివాల్వింగ్ ఫండ్ మంజూరు, కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటు,ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాల అమలును సమీక్షించారు.ఈ సందర్భంగా అన్వేష్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర పథకాల కలయిక, కేంద్ర ప్రభారీ అధికారులు, జిల్లా కలెక్టర్ల సహకారం, బ్లాక్‌ల మధ్య ఆరోగ్యకరమైన పోటీ అనే మూడు ప్రధాన సూత్రాలపైనే ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం విజయవంతం ఆధారపడి ఉందని పున రుద్ఘాటించారు. కన్నాయిగూడెం బ్లాక్‌లో పథకాల అమలులో అధికారుల అంకిత భావం అభినందనీయం. అయినప్పటికీ, కీలక సూచికలలో మరింత వేగంగా అభివృద్ధి సాధించడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన అధి కారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సవాళ్లను గుర్తించి, లక్షిత జోక్యాల ద్వారా ప్రజల జీవితాల్లో త్వరితగతిన మార్పు తీసుకురావాలని ఆదేశించారు.ఈ సమీక్ష కన్నాయిగూడెం బ్లాక్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతమిచ్చి, స్థానిక పరిపాలనలో జవాబుదారీతనాన్ని, పార దర్శ కతను పెంచడానికి సహాయపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, నీతి అయోగ్ బ్లాకు కోఆర్డినేటర్ రవీష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న విత్తనోత్పత్తికి కంపెనీ అగ్రిమెంట్ ముఖ్యం

మండల వ్యవసాయ శాఖ అధికారి నవీన్.



**వెంకటాపురం ప్రభాత వార్త.** ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోనీ మొక్కజొన్న విత్తనోత్పత్తి చేయదలుచుకున్న రైతులు ఆర్గనైజర్, కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకున్న తర్వాతే రైతులు మొక్కజొన్న సాగు చేయాలని వెంకటాపురం మండలం వ్యవసాయ అధికారి నవీన్ శుక్రవారం ఒక ప్రకటనలో రైతులకు తెలియజేశారు. గత సంవత్సరం మొక్కజొన్న విత్తనోత్పత్తిలో తలెత్తిన సమస్యలు అనుభవాల దృష్ట్యా రైతులు మోసపోకుండా ముందస్తుగా అగ్రిమెంట్లు చేసుకున్న తర్వాతే మొక్కజొన్న పంట వేసుకోవాలని సూచించారు.రైతులు కంపెనీ లేదా ఆర్గనైజర్ నుండి అగ్రిమెంట్ తీసుకోవడం తమ బాధ్యతగా భావించాలని సూచించారు. రైతులు కంపెనీ లేదా ఆర్గనైజర్ నుండి విత్తనాలు ఎరువులు పురుగు మందులు తీసుకున్నప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, అగ్రిమెంట్, బిల్లులు పంటకాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, పంట పెట్టుబడి కింద కంపెనీ లేదా ఆర్గనైజర్ ఇచ్చే డబ్బులు కేవలం బ్యాంక్ అకౌంట్ ద్వారానే జమ చేసుకోవాలని నగదు రూపంలో తీసుకోవద్దని రైతులకి తెలియజేశారు. పంట వేసుకున్న తర్వాత కంపెనీ తరఫున ఫీల్డ్ ఏజెంట్లు తప్పనిసరిగా పంటని తరచుగా పర్యవేక్షిస్తూ వ్యవసాయ పంటలో వచ్చే ఇబ్బందులని వ్యవసాయ శాఖ ద్వారా నివృత్తి చేసుకొని రైతులకు తగిన సలహాలు సూచనలు ఇచ్చి రైతులు అధిక దిగుబడులు పొందేలా చూడాలి అని అన్నారు.ఆర్గనైజర్లు సైతం రైతులకు అందించే ఎరువులు పురుగుమందులు అన్ని లైసెన్సుడు ఎరువులు పురుగు మందుల దుకాణం నుంచి అందజేయాలని ఆర్గనైజర్లకి వ్యవసాయ అధికారి సూచించారు.కంపెనీ గాని ఆర్గనైజర్లు గాని రైతులకి అగ్రిమెంట్ ఇవ్వకుండా మొక్కజొన్న సాగు చేయించి రైతులకి నష్టం కలిగిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ నుండి వచ్చే సలహాలు సూచనలని రైతులు ఎప్పటికప్పుడు తప్పక పాటించాలని సూచించారు.

# వందేమాతరం సామూహిక గీతాలాపన

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి ఉదయం 10 గంటలకు"వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించారు.మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ"వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొం దించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్య తను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, కలెక్టరేట్ ఆవరణం లోని కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## జిల్లాకు ముగ్గురు కొత్త ఎంపిఓలు

ఏటూరునాగారం మండలం పి వినయ్.ఎస్.ఎస్. తాడ్వాయి మండలం జి.మహేందర్.వెంకటాపురం మండలం జి.జమ్మిలాల్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** గ్రూపు 2 ద్వారా ఉద్యోగోన్నతి పొంది ములుగు జిల్లాకు కేటాయించబడిన ముగ్గురు ఎంపిఓ లు శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ను కలెక్టర్ ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కలను అందించారు.విధుల్లో చేరిన ముగ్గురు ఎంపిఓ లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అభినందిస్తూ, ప్రజలకు సేవలందించే క్రమంలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 2 ద్వారా నియామకం పొందడం అభినందనీయమని అన్నారు.విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని బాధ్యతలను సమర్థవంతంగా నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు.

## రాజుపేటలో ఘనంగా శివ పార్వతుల కళ్యాణం

హాజరైన యువ నాయకులు కుంజా సూర్య.



**మంగపేట నవంబర్7, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని రాజుపేట గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ రామలింగేశ్వర ఆలయంలో శుక్రవారం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మహోత్సవానికి హాజరైన తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజాసూర్య హాజరై ,దేవతామూర్తుల ఆశీర్వాదం తీసు కున్నారు. కళ్యాణం అనంతరం దేవుని పాదాలవద్ద అక్షింతలు వేసిన దర్శనం చేసుకున్నారు.రాజుపేట గ్రామంలో శ్రీరామలింగేశ్వర దేవస్థానం నందు విగ్రహ పునర్ప్రతిస్థాపన,ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మరియు శివ, పార్వతుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఎంతో అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆ దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవం తిలకించి,శివాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని, అనంతరం వారి వారి తోపాటు మంగపేట మండలంలోని పలువురు ముఖ్యనాయకులు,నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి,జిల్లా యూత్ కార్యదర్శి నేపాల్ రావు,ములుగు మండల యూత్ ఉపాధ్యక్షులుకాసర్ల.రాజేందర్,జిల్లా యూత్ నాయకులు అప్పిడి.మహిపాల్ రెడ్డి, కన్నం. మహేందర్, మేకల.రాజేష్, నరేష్, ఖమ్మం.వెంకటస్వామి,తరుణ్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# కమలాపురంలో రైతు సంఘం

మంగపేట నవంబర్7, ప్రభాతవార్త.



మంగపేట మండలంలోని కమలాపురం గ్రామంలో వరి రైతుల కష్ట సుఖాలు, మంచి చెడులు సమస్యల గురించి మాట్లాడు కోవడానికి, రైతుల సమస్యలపై ఒక వేదిక కావాలి అనే ఉద్దేశంతో శుక్రవారం ఒక సంఘం ఏర్పాటు చేసుకోవడం జరిగినది ఆయొక్క సంఘం పేరును శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వరి రైతు సంఘంగా నిర్ణయించడం జరిగింది ఈ యొక్క సంఘంలో ప్రస్తుతం ఒక ముగ్గురితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగిందని రైతులు ఎల్లంకి రాజేష్, గడ్డం శ్రీను, పంజాల శేఖర్ తెలిపారు. అధ్యక్షులుగా బొనగాని యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా గూడెల్లి సత్యం, కోశాధికారిగా పాటిబండ్ల హనుమంతరావు లను ఎన్నుకోవడం జరిగింది. ఇ కార్యక్రమానికి రైతులు ఎల్లంకి రాజేష్ గడ్డం శ్రీను పంజాల శేఖర్ గొట్టం యాదగిరి గొట్టం కుమారస్వామి మేడిద నాగరాజు విరగని సాంబయ్య పోపురి రవీంద్ర ప్రసాద్ వీరగాని సత్యం గంగుల శ్రీను సామ శ్రీనివాసరెడ్డి బండారి శంకరయ్య గడిదాసు లక్ష్మీ నరసయ్య చిలకపాటి బలరాం పర్వతాల యాదగిరి రాము పుణ్యం వెంకటేశ్వర్లు గడ్డం రమేష్ కాకుమని సొరిలు ప్రశాంత్ మన్మధరావు రామారావు, ఏనుగు సమ్మిరెడ్డి చల్ల సుదర్శన్,అనంతుల రమేష్, జాన్ షేకర్, కందుకూరి వెంకన్న, బతుల వెంకన్న, ఐ రాజిరెడ్డి, పిల్లి కొమురయ్యా,గూడ యాదగిరి,గూడ మల్లారెడ్డి, నాగిశెట్టి రాంబాబు, అల్లీ నరసింహారావు,తాళ్లపెల్లి హరిబాబు, నక్కిరెడ్డి కరుణాకర్ ,భాషబోయిన రమేష్ అంటే పాల్గొన్నారు.

# పెళ్ళి వేడుకల్లోనూ దేశభక్తి.

మంగపేట నవంబర్7, ప్రభాత వార్త.



పెళ్ళి వేడుకల్లోనూ దేశభక్తి చూపించారు కమలాపురం గ్రామానికి చెందిన జ్వాలా యూత్ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్. వందే మాతరం గేయం రచించి 150 ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రధానకార్యదర్శి మునిగల రాకేష్ తన వివాహ వేడుకలో భాగంగా అద్భుతమైన దేశభక్తిని ప్రదర్శించాడు.శుక్రవారం జరిగిన హల్దీ కార్యక్రమంలో రాకేష్ కుటుంబ సభ్యులు, బంధువులు అందరూ జాతీయ జెండాను చేతుల్లో పట్టుకొని "వందేమాతరం" గేయాన్ని ఆలపిస్తూ దేశభక్తి చాటుకున్నారు. ఈ కార్యక్రమం చూసిన ప్రతి ఒక్కరు దేశప్రేమతో మ్రిగిపోయారు.కేంద్రం పిలుపు మేరకు దేశ ప్రజలంతా వందేమాతర గేయం ఆలపించే ఈ సందర్భంలో, రాకేష్ కుటుంబం చూపిన ఈ ప్రత్యేక వినూత్న ఆలోచన అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

# చుంచుపల్లి అత్యవసర సమావేశం

## సొసైటీ సభ్యులకు డబ్బులు ఇవ్వడం లేదు.

**మంగపేట నవంబర్7, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని చుంచు పల్లిలో ఏర్పాటు చేశారు.శుక్రవారం సమావేశం ముఖ్య కారణం చెంచులక్ష్మి ఎస్టీ ఇసుక క్వరి సొసైటీలో 230 మంది బెనిఫిషర్ లిస్టులో అర్హత ఉన్నసభ్యులు వ్యాపార లావాదేవుల ద్వారా వచ్చే రూపాయలు. చెంచులక్ష్మి కమిటీ వారు స్వలాభం కోసం 20 మంది కుటుంబాల సభ్యులకు డబ్బులు పంపిణీ చేయడం జరగలేదు.నిర్లక్ష్యం వ్యవహరించిన ఇట్టి విషయంపై సొసైటీ అధ్యక్షుడు నిలదీయగా రేపిస్తా మాపేస్తా అని దాటి వేయడం జరిగింది పత్రిక ప్రకటన ద్వారా మనవి చేయునది ఏమనగా సొసైటీ కమిటీ హెచ్చరిక జారీ చేస్తూ.తప్పిపోయిన 20కుటుంబం లుకు డబ్బులు వేయవలసినదిగా తెలియజేయునది లేనిచో దీనిపై గౌరవ కలెక్టర్ మరియు ఐటీడీఏ మరియు డీసీఓ .ఆఫీస్ ములుగుకి వినతి పత్రాలు అంద జేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన మండల అధ్యక్షుడు పోలే బోయిన ఆదినారాయణ జీగాట నారాయణ బడే రాజేశ్వరి మడి సాయిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో వందేమాతరం (150) వేడుకలు.



గోవిందరావుపేట ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, తాహసిల్దార్ కార్యాలయం,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చిలువేరు వరుణ్ కుమార్, ఆధ్వర్యంలో శుక్రవారం సూపరిండెంట్ లక్ష్మీ ప్రసన్న, అలాగే పసర నాగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ సెక్రటరీ పూనమ్ శరత్ బాబు, వందేమాతరం గేయం 150 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, భారత దేశానికి బంకించంద్ర ఛట్టోపాధ్యాయ్ రచించిన వందేమాతరం భార తీయులు ఐక్యంగా ఉండేందుకు, దేశ స్ఫూర్తి అందరిలో కలిగించేందుకు ఈ పాట ప్రేరణనిచ్చిందని.. దేశభక్తి అనేది మాటలకు అతీతమైన భావోద్వేగం అయితే.. స్పష్టమైన స్వరరూపాన్ని ఇచ్చే పాట వందేమాతరం అన్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో స్వాతంత్ర్య సమరయోధుల ర్యాలీ నినాదంగా, మాతృభూమి పట్ల ప్రేమ, భక్తికి చిహ్నంగా మరియు విదేశీ శక్తికి వ్యతిరేకంగా ప్రతిఘటన నినాదంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ లక్ష్మిప్రసన్న, సీనియర్ అసిస్టెంట్ ఎక్ బాల్, సుహన, పెద్ద బోయిన శ్రీనివాస్, మనోహర్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



వర్షాకాలంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. కాగా మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామస్తుల, రైతుల సౌకర్యార్థం గ్రామంలోని భద్రకాళి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు కొలనుపాక పద్మ, సెంటర్ ఇంచార్జ్ గంద్రకోట సుమలత ల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం ధర్మ, సీసీ బీమా నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా నేరుగా గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించి లబ్ధి పొందాలని అన్నారు. కోసిన ధాన్యాన్ని తేమశాతం ఎక్కువ లేకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెంటర్ ఇంచార్జ్ సుమలత తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వీ ఓ అధ్యక్షురాలు పద్మ, సెంటర్ ఇంచార్జ్ సుమలత మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహన కొనసాగుతుందని తెలిపారు. రైతులు పంట పొలాన్ని కోసిన వెంటనే ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం లేకుండా చేసిన అనంతరమే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులకు మాత్రమే ప్రభుత్వ మద్దతు ధర వర్తిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, సెంటర్ నిర్వాహకులు కొలనుపాక సంధ్యారాణి, ఎర్ర వేణి స్వరూప, గ్రామస్తులు బేతి సతీష్ యాదవ్, కొంపెల్లి దేవేందర్ రెడ్డి, బైకని చిన్న రాజయ్య, బోయిని సుధాకర్, వీరబోయిన సాంబయ్య, గువ్వ వీరస్వామి, వీరబోయిన మధుకర్, మర్రి సాంబయ్య, సోమిడి మొగిలి, బండి శ్రీనివాస్, మెంతుల దేవేందర్, రైతులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 20 లీటర్ ల గుడుంబా పట్టివేత :

ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 7:



మండలంలోని రొయ్యూరు గ్రామానికి చెందిన దొంగిరి రాజశేఖర్ అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం తమ సిబ్బందితో తనిఖీలు నిర్వ హించి 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.. ఈ కార్య క్రమం లో హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య కానిస్టేబుల్ హరీష్ లు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

# డిగ్రీ కళాశాలలో వందేమాతర గేయం సామూహిక ఆలాపన

ప్రభాతవార్త ఏటూరు నాగారం నవంబర్ 7:



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం నందు వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉదయం 10:00 గంటలకు సామూహికంగా అధ్యాపకులు మరియు విద్యార్థులు గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగాకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.బి .రేణుక మాట్లాడుతూ బకిం చంద్రచటర్జీ ఆనంద్ మట్ అనే నవలలో ఈ గేయాన్ని రాశారని, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సమస్త జాతిని ఒకటి చేసినది ఈ గేయం అని , ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొం దిస్తుందని,వందేమాతరం గేయం యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం డాక్టర్, పి .జ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్, జీవవేణి, భాస్కర్, భారతి శ్రీకాంత్ మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండలింగేశ్వర స్వామిని దర్శించుకున్న బడే నాగ జ్యోతి.

మంగపేట నవంబర్7, ప్రభాతవార్త.



మంగపేట మండలంలోని రాజుపేటలో శ్రీ త్రిపురాంబిక సమేత కొండ లింగేశ్వర స్వామి ఆలయం పునర్ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి హాజరయ్యారు. మంగపేట మండలం రాజుపేటలో శ్రీ త్రిపురాంబీకా సమేత కొండలింగేశ్వర స్వామి ఆలయ పునప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమనీకి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆమెకు ఆలయ కమిటీ వారు దర్శనం చేయించి శాలువాతో సన్మానించారు. బడే నాగజ్యోతి వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్ జిల్లా నాయకులు, వత్సవాయి శ్రీధర్ వర్మ, యడ్లపెల్లి నరసింహారావు జగదీష్ ,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్,మండల సీనియర్ నాయకులు, చిలకమర్రి రాజేందర్, మాలికంఠ శంకర్,మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, యూత్ నాయకులు , అనిల్, నాగ, కర్రీ శ్రీను, ముప్పారావు సందీప్,కేక్కం జగదీష్, బీ ఆర్ఎస్వీ జిల్లా నాయకులు కొమరం సిద్దు, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ మీడియా మునిగేలా నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీల ఇష్టారాజ్యం, ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా?

**2గంటలకుపైగా ట్రాఫిక్ జామ్. ప్రాణాలు చేతిలో పెట్టుకొని ప్రయాణం.**

**మంగపేట ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని ఇసుక క్వారీ యజ మానులు, లారీ డ్రైవర్లు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. రోడ్డుమీద ఇసుక లారీలు ఆపి ప్రజలను భయా భ్రాంతులకు గురి చేస్తున్నారు. మంగపేట మండలంలోని బ్రాహ్మణపల్లి చెక్ పోస్టు సమీపంలో వందలాది లారీలు శుక్రవారం రాత్రి రెండు గంటల పాటు ఇసుక లారీలు రోడ్డుకి ఇరువైపుల నిలపడంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయాయి. దీనిలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయినా వారిని పట్టించుకునే నాధుడే కనిపించడం లేదు. ఇసుక లారీల వ్యవహారం మీద జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించాల్సి ంది.

# వందేమాతర గీతాలాపనలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ప్రభాత వార్తా సుబేదారి:**

బంకించంద్ర ఛటర్జీ దేశభక్తి గీతం వందేమాతరం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం వందేమాతరం గీతాలాపన చేశారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని దేశభక్తి గీతం వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్రోద్యమంలో దేశవాసులందరికీ స్ఫూర్తిని నింపిన బంకించంద్ర



ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తిచేసుకుంది. కేంద్ర ప్రభుత్వం వందేమాతరం 150ఏళ్ల ఉత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించడంతో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొని వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి మహమ్మద్ గౌస్ హైదర్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులచే స్పోర్ట్స్ యూనిఫామ్ వితరణ

**ధర్మసాగర్ నవంబర్ 7 ( ప్రభాతవార్త):**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇదే పాఠశాలలో 1972 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల బృందం అయితా కృష్ణమూర్తి గంకిడి దామోదర్ రెడ్డి సోమ ప్రభాకర్ కేదారి చాడ వెంకట్రెడ్డి సోమ రాధాకృష్ణమూర్తి చే ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న అన్ని తరగతుల బాలబాలికలు అందరికీ స్పోర్ట్స్ యూనిఫామ్ వితరణ చేశారు .ఈ కార్యక్రమంలో ఇదే పాఠశాల పూర్వ విద్యార్థి విశ్రాంత డిగ్రీ కళాశాల అధ్యాపకులు కేదారి మాట్లాడుతూ వారికి విద్యా బోధన చేసిన గురువులు బుర్ర వీరయ్య కోకిలవాయి సాంబయ్య హనుమంతరావులని వారి బోధనలో ఉక్కు క్రమశిక్షణ తో చదువుకొని పేదరికంలో ఉండే మేమంతా ఆర్థికంగా ఎదిగి మంచి స్థానాలకు చేరుకున్నామని నాటి గురువుల బోధనలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ ఉపాధ్యాయులు కవితా దేవి పద్మజ రాజమ్మ కిరణ్మయి రామకృష్ణ పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల ద్వారా విజ్ఞానం

### నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే. ఉదయ్ కుమార్

**నవంబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



విద్యార్థులు క్విస్ పోటీల్లో పాల్గొనడం ద్వారా వారిలో విజ్ఞానం పెంపొందించుకోవచ్చని వరంగల్ నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే. ఉదయ్ కుమార్ అన్నారు. భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో, శుక్రవారం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఆక్స్ఫర్డ్ హైస్కూల్లో, ట్రై సిటి విద్యార్థులకు క్విస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం జరిగిన బహుమతి ప్రధాన ఉత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, మానవమేధస్సు ఎంతో గొప్పదని సూపర్ కంప్యూటర్లను సైతం నడిపించేది మనిషి మీదనే అని ఆయన అన్నారు. బి వి పి అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన బివిపి సౌత్ రీజినల్ సంస్కార్ కన్వీనర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కెరీర్ను మెరుగుపరచుకోవటానికి భారత్వికాస్ పరిషత్ క్విజ్ పోటీలు దోహత పడుతున్నాయి అన్నారు. ఈ పోటీలలో ఒక్కో పాఠశాల నుండి నలుగురు విద్యార్థుల చొప్పున 11 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నట్లు కార్యదర్శి కే సత్యనారాయణ అన్నారు. ఈ క్విజ్ పోటీలకు క్విజ్ మాస్టర్లుగా అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ ప్రజ్ఞ వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కన్వీనర్ వివేకానంద ప్రసాద్, బి వెంకట్ రెడ్డి, బిసి రామారావు, పాఠశాల డైరెక్టర్ పి. వెంకటరమణ పాల్గొన్నారు.విజేతల వివరాలు సీనియర్స్ విభాగంలో శారదా హై స్కూల్ ప్రథమ, ఆక్స్ఫర్డ్ హై స్కూల్ ద్వితీయ, డిఫాడిల్ హై స్కూల్ తృతీయ బహుమతులు సాధించారు. జూనియర్స్ విభాగంలో శారదా హైస్కూల్ ప్రథమ, స్టాండర్డ్ హై స్కూల్ ద్వితీయ, రిషి హై స్కూల్ తృతీయ బహుమతులు సాధించారు.

## ఊపిరి తీసుకునే కొత్త జీవితం, లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ ద్వారా ఆశాకిరణం

### దేశంలోనే ప్రముఖ లంగ్ ట్రాన్స్ ప్లాంట్ కేంద్రంగా యశోద ఆసుపత్రులు

**నవంబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**




ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న రోగులకు లంగ్ ట్రాన్స్ ప్లాంట్ జీవం తిరిగి ఇచ్చే వైద్య పద్ధతి అని డాక్టర్ వడ్డెపల్లి చెతన్ రావు, కన్సల్టెంట్ ట్రాన్స్ ప్లాంట్ పల్మనాలజిస్ట్, మరియుడాక్టర్ మంజునాథ్ బలే, రోబోటిక్ !! మినిమల్లీ ఇన్వాసివ్ థొరాసిక్ సర్జన్ అన్నారు. మందులతో నియంత్రించలేని తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు లంగ్ ట్రాన్స్ ప్లాంట్ జీవం తిరిగి ఇచ్చే వైద్య పద్ధతి, ఇందులో దెబ్బతిన్న ఊపిరితిత్తులను బ్రెయిన్‌డెడ్ దాతల ఆరోగ్యకరమైన ఊపిరితిత్తులతో మార్చి రోగులు తిరిగి స్వేచ్ఛగా శ్వాసించగలుగుతారు అని డాక్టర్ వడ్డెపల్లి చెతన్ రావు, కన్సల్టెంట్, ట్రాన్స్ ప్లాంట్ పల్మనాలజిస్ట్, యశోద ఆసుపత్రి అన్నారు. శుక్రవారం హనంకొండ బాలసముద్రం యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశంలో ఈ రంగంలో ఇటీవల సంవత్సరాల్లో గణనీయమైన పురోగతి సాధించబడింది. హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రులు దేశంలోనే ప్రముఖ లంగ్ ట్రాన్స్ ప్లాంట్ కేంద్రంగా ఎదిగాయి. ఇక్కడ పల్మనరీ ఫైబ్రోసిస్, కప్డ్, బ్రాంకీక్టాసిస్, పోస్ట్‌కోవిడ్ లంగ్ డ్యామేజ్ వంటి సంక్లిష్ట వ్యాధులకు విజయవంతమైన ట్రాన్స్ ప్లాంట్లు నిర్వహించబడ్డాయి.ఇందులో ఒక చారిత్రాత్మక ఘట్టంగా, యశోద ఆసుపత్రులు భారతదేశంలో మొదటిసారిగా పారాక్వాట్ వల్ల జరిగిన ఊపిరితిత్తుల ఫైబ్రోసిస్‌కి విజయవంతమైన లంగ్ ట్రాన్స్ ప్లాంట్ చేశారు. మరో విశేష ఘట్టంగా, 12 సంవత్సరాల వయస్సు గల బాలుడు పారాక్వాట్ కారణంగా ఊపిరితిత్తుల నష్టం పొందిన తర్వాత ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడిగా విజయవంతంగా లంగ్ ట్రాన్స్ ప్లాంట్ పొందాడు. ట్రాన్స్ ప్లాంట్ తర్వాత సంరక్షణ చాలా ముఖ్యం ఇన్ఫెక్షన్ నియంత్రణ, క్రమం తప్పని ఫాలోఅప్‌లు, పునరావాసం మానసిక ప్రోత్సాహం దీర్ఘకాల ఫలితాలకు కీలకం. చాలా మంది రోగులు ఇప్పుడు సాధారణ జీవితానికి తిరిగి వచ్చి విద్య, ఉద్యోగం, కుటుంబ జీవితాన్ని ఆనందంగా కొనసాగిస్తున్నారు. అయితే ఈ అద్భుతాల వెనుక అవయవదానం అత్యంత ముఖ్యమైనది. ఒక్క దాత ఎనిమిది ప్రాణాలను రక్షి ంచగలడు. ప్రతి ఒక్కరూ అవయవదానం చేయాలనే సంకల్పం తీసుకుంటే మరెంతోమందికి జీవనావకాశం లభిస్తుందనీ అన్నారు.ఈ కార్యక్రమం భలే మంజునాథ్ సర్జన యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ, డాక్టర్ చేతన్ రావు వడ్డేపల్లి, ట్రాన్స్ ప్లాంట్ పల్మోనోలాజిస్ట్ యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ, మరియు హనుమకొండ యశోద హాస్పిటల్ సిబ్బంది సాయి వెంకట మద్దు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.




## వందేమాతర గేయం ద్వారా జాతీయ భావాన్ని పెంపొందించాలి

### ప్రిన్సిపల్ ఆర్ శ్రీనివాసరావు

**ప్రభాతవార్త సుబేదారి:**



జాతీయ భావాన్ని పెంపొందించాలి అని ప్రభుత్వ జూనియర్ కళాశాల (కోఎడ్) హన్మకొండ ప్రిన్సిపల్ ఆర్. శ్రీనివాసరావు అన్నారు. వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు ఈ సందర్భంగా, సామూహిక వందేమాతరం గేయం ఆలపించారు. ప్రిన్సిపల్మాట్లాడుతూ వందేమాతర గేయం జాతీయ భావాన్ని పెంపొందించడంతోపాటు దేశంలో అన్ని మతాలు, కులాలు, ప్రాంతాలు వాటికి గొప్పతనాన్ని చాటిచెప్పుతూ అందరూ సమానమని ఒక భావాన్ని పెంపొందించడం కోసం ఆనాటి బ్రిటిష్ గవర్నమెంట్ కాలంలో గేయం రచించడం జరిగింది అన్నారు. ఇదే సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సీఈసీ విద్యార్థిని జే.పండు అథ్లెటిక్స్ 3కిలోమీటర్లు పరుగు పందెంలో రాష్ట్ర స్థాయి విభాగంలో పాల్గొని జాతీయ స్థాయికి ఎన్నిక కావడం జరిగింది ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆర్. శ్రీనివాసరావు మరియు అధ్యాపకులు, ఇన్చార్జి పీ.డి ఎస్.రాజ్ కుమార్ విద్యార్థిని అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల నుండి జాతీయ స్థాయికి ఎన్నిక కావడం కాలేజీకి చాలా గర్వకారణం అన్నారు.

## మెడికవర్ హాస్పిటల్ లో విజయవంతమైన న్యూరోవాస్క్యులర్ శస్త్రచికిత్స

**ప్రభాతవార్త సుబేదారి:..**




మెడికవర్ హాస్పిటల్ వరంగల్ వైద్య బృందం మరోసారి అత్యాధునిక న్యూరో సర్జరీలో గొప్ప విజయాన్ని సాధించింది. 52 ఏళ్ల మహిళా వరలక్ష్మి కి ఎడమ ముందు మెదడు ధమని (Anterior Cerebral Artery)లో ఏర్పడిన పగిలిన అన్యూరిజం కారణంగా వచ్చిన సబ్ అప్కనాయిడ్ హీమరేజ్‌తో అత్యవసర పరిస్థితిలో 12 అక్టోబర్ 2025న ఆసుపత్రికి తీసుకువచ్చారు.రోగి పరిస్థితిని అత్యవసరంగా పరిశీలించిన న్యూరో సర్జరీ విభాగం, డా.టి. సంజయ్, కన్సల్టెంట్ న్యూరో సర్జన్ నేతృత్వంలో 13 అక్టోబర్ 2025న క్రానియోటమీతో అన్యూరిజం క్లిప్పింగ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది.ఈ శస్త్రచికిత్సలో డా. సంజయ్‌కు తోపాటు డా. యూనీస్, డా. కిషోర్, అనస్థీషియా నిపుణుడు డా. వాసు ప్రకాష్, క్రిటికల్ కేర్ ఇన్‌చార్జ్ డా. లక్షీ దీపక్ పనిచేశారు.శస్త్రచికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకుని, ఎటువంటి న్యూరోలాజికల్ లోపాలు లేకుండా సాధారణ ఆహారం తీసుకుంటూ పూర్తిస్థాయి కదలికలతో 25 అక్టోబర్ 2025న డిశ్చార్జ్ అయ్యారు.ఈ సందర్భంగా డా. టి. సంజయ్ మాట్లాడుతూప్రపంచ జనాభాలో సుమారు 3.5!! మందిలో మస్తిష్క అన్యూరిజంలు కనిపిస్తాయి. అందులో కేవలం 1!! మాత్రమే 'Anterior Cerebral Artery'లో ఏర్పడుతాయి. ఇవి చాలా అరుదైన మరియు అత్యంత ప్రమాదకరమైన కేసులు. సమయానికి గుర్తించడం మరియు వెంటనే శస్త్రచికిత్స చేయడం ప్రాణాపాయ పునరావృత రక్తస్రావాన్ని నివారించడంలో కీలకం" అని తెలిపారు.మెడికవర్ హాస్పిటల్ వరంగల్ సెంటర్ హెడ్ శ్రీమతి నమ్రత గారు మాట్లాడుతూ ఇలాంటి అత్యంత క్లిష్ట న్యూరో సర్జరీలను విజయవంతంగా నిర్వహించడం మా వైద్య బృందం నైపుణ్యానికి నిదర్శనం. వరంగల్ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ప్రపంచస్థాయి న్యూరోసర్జరీ !! క్రిటికల్ కేర్ సేవలు అందించడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని పేర్కొన్నారు.

# వందేమాతరం స్ఫూర్తి మంత్రం

## వరంగల్ డి.ఐ.ఈ.ఓ శ్రీధర్ సుమన్

వరంగల్ సిటీ నవంబర్ 7 ప్రభాతవార్త



వందేమాతర గీతం ఆవిష్కరించి 150 సంవత్సరాల సందర్భంగా వరంగల్ ఏవీవీ కళాశాలలో సామూహిక వందేమాతర గీతాలపన నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ కాలంలో వందేమాతర గీతం స్ఫూర్తి మంత్రంగా పని చేసిందని అన్నారు. వందేమాతరం గేయం రచించి 150 ఏళ్ల పూర్తవుతున్న నవంబర్ 7 వ తేదీన పూర్తి గీతాలాపన చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఈ సందర్భంగా ఏవీవీ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు వందేమాతర గీతం పూర్తి గీతం యొక్క భావాన్ని తెలియజేసారు. భారతీయుల్లో దేశభక్తిని, స్ఫూర్తి ప్రదాయకమైన భావాలతో కూడిన వందేమాతర గీతం ప్రజలందరిలో ఐకమత్యానికి దోహద పడిందని అన్నారు. గీతాలాపన అనంతరం వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. వందేమాతర గీత విశిష్టతను విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏవీవీ కళాశాలల ప్రిన్సిపాల్ భుజేందర్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, హై స్కూల్ ఇన్చార్జి వాసుదేవులు అధ్యాపకులు వీరేశలింగం, చండీశ్వర్ ,రాజశేఖర్, భాస్కర్, డాక్టర్ విజయలక్ష్మి , భాగ్యలక్ష్మి అధ్యాపకులు ప్రోగ్రాం అధికారి శ్రీనివాస రావు, అర్చన, సరోజ,జి శ్రీనివాస్, పీడీ గోపి నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

## కస్తూరిబా ఆశ్రమ కళాశాలలో వందేమాతర గీతాలపన

గీసుకొండ నవంబర్ 7 ప్రభాతవార్త



గీసుకొండ మండలంలోని వంచనగిరిలో ఏర్పాటుచేసిన కేజీబీవీ జూనియర్ కళాశాలలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం 950 నిమిషములకు విద్యార్థులు, ఉపాధ్యాయునిలు, అధ్యాపకు రాళ్లు అందరూ కలిసి వందేమాతర గీతాలాపన చేశారు. తదనంతరం ఉపాధ్యాయు నిలు మాట్లాడుతూ జాతీయగీతం యొక్క ఏర్పాటు దాని ఉద్దేశమును వివరించారు. ఈ వందేమాతర గేయం 1875 నవంబర్ 7న మహాకవి" శ్రీ బంకిం చంద్ర చటర్జీ" గారిచే రచించబడింది.దీనిని బెంగాలీ నవల ఖి ఆనంద్ మట్ ఖినుండి స్వీకరించారు. ఈనాటికి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వందేమాతరం గీతాలాపన వేడుకలను నిర్వహించుకోవాలి అని కోరాయి. అందువల్ల ఈ వేడుకలను మనం జరుపుకుంటున్నాం అని తెలిపారు. కళాశాల ప్రధానోపాధ్యాయురాలు "హిమబిందు"మాట్లాడుతూ వందేమాతర గీతం అహింసాహిత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రణ నినాదంగా ఉపయోగపడింది. ఈ నినాదం భారతదేశ పౌరులలో నా దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధంగా ఉంటాం అనే స్ఫూర్తిని కలిగించింది. అదేవిధంగా సంస్కృతములో రచించబడ్డ వందేమాతరం గేయాన్ని తెలుగులో అనువదించి దాని అర్థాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ వందేమాతర గీతా లాపన కేవలం ఈ ఒక్క కళాశాలలోనే కాకుండా గీసుకొండ మండలంలోని అన్ని పాఠశాలలో, కళాశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో అన్నిచోట్ల భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలోనూ జిల్లాలోని ప్రతి పౌరుడు కూడా వారి మనసులో వందేమాతర గేయాన్ని స్మరించుకొని ఆనందోత్సవాలు పొందాలని కోరారు.

## బయోగ్యాస్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచండి

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

వరంగల్ సిటీ నవంబర్ 7 ప్రభాతవార్త



బయోగ్యాస్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో గల బయోగ్యాస్ విద్యుత్ ప్లాంట్ ను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ అధికారులను ప్లాంట్ నిర్వహణ తీరును అధికారులను ఆడిన క్రమంలో ప్లాంట్ సామర్థం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెండు టన్నులు ప్రస్తుతం 1.5 టన్నుల సామర్థంతో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్లాంట్ నుండి కార్యాలయం లోగల పాత భవనం లోని మొదటి అంతస్తుకు ఈ ప్లాంట్ నుండే విద్యుత్ సరఫరా జరుగుతుందని ప్లాంట్ సామర్థ్యాన్ని 2 టన్నుల కు పెంచాలని మేయర్ అధికారులను ఆదేశించారు. సి.ఎం.హెచ్.ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## వందేమాతరం గీతాన్ని ఆలపించిన స్కూల్ విద్యార్థులు

వరంగల్ సిటి నవంబర్7 ప్రభాతవార్త

బంకించంద్ర ఛటర్జీ దేశభక్తి గీతం వందేమాతరం రచించి 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ట్రినిటీ విద్యార్థులు గీతాలాపన చేశారు.దేశ స్వాతంత్రోద్యమంలో దేశవాసులందరికీ స్ఫూర్తిని నింపిన బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం శుక్రవారంతో 150 ఏళ్ల పూర్తిచేసుకుంది. కేంద్ర ప్రభుత్వం వందేమాతరం 150ఏళ్ల ఉత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించడంతో కిలా వరంగల్ మండలం తిమ్మాపూర్ హావేలి లక్ష్మి పురం లోని ట్రినిటీ పాఠశాల వారు ర్యాలీ తీయడం జరిగింది.ఇందులో భాగంగా ట్రినిటీ పాఠశాల యాజమాన్యం ,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరంవందేమాతరం గీతాన్ని బంకిం చంద్ర చేటర్జీ తన ఆనంద్ మట్ పుస్తకంలో లికించడం జరిగిందని విద్యార్థుల కు తెలిపారు.



## చెకుముకి సైన్సు సంబరాలు విద్యార్థుల టాలెంట్ టెస్ట్

### మండల విద్యాధికారి సాంబయ్య, మండల కన్వీనర్ నీలాద్రి

గీసుకొండ నవంబర్ 7 ప్రభాతవార్త.



జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రఖ్యాత శాస్త్రవేత్త సి.వి. రామన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు నవంబర్ 7 న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులలో సైన్సు విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరంలో ఈరోజు పాఠశాల స్థాయిలో మండలంలోని 20 పాఠశాలల్లో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి( ధర్మారం హై స్కూల్ హెడ్మాస్టర్) సాంబయ్య కన్వీనర్ నీలాద్రి( వంచనగిరి మోడల్ కాలేజ్ కెమిస్ట్రీ ఫ్యాకల్టీ ) తెలిపారు. మోడల్ కాలేజ్ వంచనగిరి లోని 100 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో వారి ప్రతిభను చూపడానికి ప్రయత్నిస్తున్నారని మోడల్ కాలేజ్ ప్రధాన అధ్యాపకురాలుఖి సునీత ఖి తెలిపారు. ఈ సైన్సు సంబరాలలో విద్యార్థులు అందరూ పాల్గొని వారి యొక్క ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు.వచ్చే సంవత్సరంలో మా కళాశాలలో ఉన్న విద్యార్థులందరూ ఈ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొనే విధంగా సంసిద్ధులను చేస్తానని చెప్పారు. ఈరోజు పాఠశాల స్థాయిలో మండలంలోని 20 పాఠశాలల్లో టెస్ట్ నిర్వహించామ ని మండల కన్వీనర్ నీలాద్రి తెలిపారు. మండల స్థాయిలో నవంబర్ 21 జిల్లా స్థాయిలో 28 రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12, 13, 14 తేదీలలో కరీంనగర్ పట్టణంలో జరుగుతాయని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు సైన్స్ పట్ల జ్ఞానాన్ని ఆర్జించి గొప్ప శాస్త్రవేత్తలుగా రూపొందాలని మండలంలోని ఉపాధ్యాయులందరూ మనసారా కోరారు.జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిపే సైన్సు సంబరాలు, సైన్స్ జాతరలో విద్యార్థులను శాస్త్రజ్ఞులతో ముఖాముఖి, విజ్ఞాన పుస్తకాల ప్రదర్శన, క్విజ్ లో ప్రావీణ్యత పొందే విధంగా భవిష్యత్తులో విద్యా రంగంలో ఆధునిక సాంకేతిక, సైన్స్ రంగం పట్ల మక్కువ చూపే విధంగా అనేక ప్రయత్నాలు చేస్తుందని మండలాధికారి చెప్పారు. మండలంలోని విద్యార్థులే కాక జిల్లాలోని, రాష్ట్రంలోని విద్యార్థులందరూ సద్వినియోగపరుచుకోవాలని అన్నారు.

## ఇద్దరు నిందితులు వేర్వేరు కేసుల్లో రిమాండ్

భీమదేవరపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త:

ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో వేర్వేరు కేసుల్లో ఇద్దరు వ్యక్తులు రిమాండ్ అయినట్టు ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న స్టాలిన్ తన భార్య అప్రోచ్ ను, కూతురు సిద్ధికిపై హత్యాయత్నం చేయగా హసన్ పర్తి మండలంనాగారం గ్రామానికి చెందిన భాను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ పంపినట్టు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన విశ్వనాథ కాలనీ చెందిన బొమ్మిశెట్టి సారయ్య అనే వ్యక్తి నీ రిమాండ్ పంపినట్టు ముల్కనూరు ఎస్సై రాజుతెలిపారు

## గేయమా నీకు సలాం

### నగర మేయర్ అధ్యక్షతన వందేమాతరం గీతాలాపన

### పాల్గొన్న కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది

వరంగల్ సిటీ నవంబర్ 7 ప్రభాతవార్త



వందేమాతరం గీతం నూట యాభై వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొ రేషన్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధ్యక్షతన కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించచారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నూట యాభై ఏళ్ళు పూర్థి చేసుకున్న ఈ గేయాన్ని 1875లో బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఆ రోజుల్లో ఈ పాటను పాడటం అంటే బ్రిటిష్ పాలకులకు ఎదురు నిలబడటమే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వీరులు ఈ గేయాన్ని గట్టిగా పాడుతూ, దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించారు. అందుకే ఈ గీతం భారతీయ పౌరులకు ఎప్పుడూ గుర్తుకు ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి.ఎం.హెచ్.ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ 8కమిషనర్ లు రవీందర్ సమ్మయ్య ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ రవి కుమార్ జే ఏ ఓ సరిత సూపరిండెంట్ ఆనంద్ డిఈ లు ఏఈ లు పాల్గొన్నారు.

# "వార్త" కథనానికి స్పందించిన ఎమ్మెల్యే కడియం

- కుంగిన రోడ్డును సందర్శించిన పరిశీలన
- తక్షణమే రోడ్డు మరమ్మతుకు చర్యలు
- గ్రామాలలో కూతవేసిన బస్సు



చిల్పూర్, నవంబరు 7 ప్రభాతవార్త :

ఇటీవల తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాభావంవల్ల రోడ్డు కుంగిపోగా ఆర్‌టీసీ అధికారులు ఆయా రూట్‌లలో బస్సులను బంద్ చేశారు. దీంతో చిల్పూర్ మండలంలోని రోజు ప్రయాణించాల్సిన పాఠశాల, కళాశాల విద్యార్థులతోపాటు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న సంఘటనపట్ల శుక్రవారం "కుంగిన రోడ్డు.. నిలిచిన బస్సుల రాకపోకలు" శీర్షికన "వార్త" జాతీయ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించారు. ఈసందర్భంగా శుక్రవారం ఉదయమే చిల్పూర్ మండలంలోని లింగంపల్లి




సమ్మక్కసారక్క జాతర శివారులో మూలమలుపువద్ద కుంగిపోయిన రోడ్డును పరిశీలించారు. ఈసందర్భంగా స్థానికులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. ఈసందర్భంగా తక్షణమే రోడ్డు మరమ్మతు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.

**-ఎమ్మెల్యే ఆదేశాలతో స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు..:**

కుంగిన రోడ్డు మరమ్మత్తు పనులకు ఆర్ అండ్ బి అధికారులను నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశించడంతో వెంటనే స్పందించిన అధికారులు మిగతా పనులు పక్కనపెట్టి తక్షణమే ట్రాక్టర్ల సహాయంతో వెంటనే మట్టిరోడ్డును వేశారు. అదేవిధంగా రోడ్డు మరమ్మతు విషయం ఆర్‌టీసీ అధికారులకు తెలియ పరచడంతో లింగంపల్లి, అబ్దుల్‌నాగారం, శ్రీపతిపల్లి గ్రామాలకు ప్రయాణించే బస్సును పునరుద్ధరింప చేయడంతో ఆయాగ్రామాలలో బస్సు కూతవేయడంతో ప్రజలు ఆనందంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు సమస్యను పత్రికలో ప్రచురించిన వార్త పత్రికకు కృతజ్ఞతలు తెలియచేశారు.







## ఆర్థికసాయం అందించిన కోడూరు శివకుమార్

బచ్చన్నపేట, నవంబరు 7 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన వసుల కనకయ్య-రేణుక దంపతుల కూతురు నికిత-నవీన్ల వివాహానికి కోడూరు శివకుమార్‌గౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్ళికానుకగా రూ.5వేలుఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మల్ల సిద్ధిరాములు, శ్రీధర్, కుందారపు శంకరయ్య, శ్రీనివాస్, కొండి ఉప్పల్ రెడ్డి, వసుల కమలాకర్, తేలు కిష్టయ్య, వసుల కృష్ణ, పిట్టల బాలరాజు, వసుల రమేష్, డాక్టర్ వెంకటేశం, ఏనుగుల రమేష్, కుందారం దశరథ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయమార్కెట్ కార్యాలయంలో వందేమాతర గీతాలాపన

జనగామ టౌన్, నవంబరు 7 ప్రభాతవార్త :



జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మహాకవి బంకిమ్ చంద్రచటర్జీ రచించిన వందేమాతరం గీతం 150సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు అధికారులు, వ్యాపారులు హమాలీలు, దడువాయిలు అందరి సమక్షంలో వందేమాతరం గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, ఏఎంసీ సూపర్వైజర్ బోట్ల శ్రీనివాస్, వ్యాపారులు శర్సిరాల ఉపేందర్, రమేష్, హమాలీసంఘం నాయకులు రాజు, వీరస్వామి, సోమయ్య, ఐలయ్య, ఇతర హమాలీలు, దాడువాయి నాయకులు మధు, రాజు, ఏఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం..

నర్మెట, నవంబరు 7 ప్రభాతవార్త :



వ్యవసాయ బావివద్దకు వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులతో తెలిపివెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన మండలంలోని బొమ్మకూరులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు గ్రామానికి చెందిన బీమా మురళి (55) ఈనెల నాలుగున సాయంత్రం వ్యవసాయ బావివద్దకు వెళ్లి తిరిగి రాలేదు కుటుంబ సభ్యులు ఇరుగుపొరుగు గ్రామాలలో బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో భార్యపుష్ప ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ నైనాల నగేష్ తెలిపారు. ఆచూకీ తెలిసినవారు పోలీస్‌స్టేషన్ నెంబర్ 87168 52044 కుటుంబ సభ్యుల సెల్ నెంబర్ 86884 03967లకు సమాచారం అందించాల్సిందిగా ఆయన తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన నాగపురి కిరణ్

బచ్చన్నపేట, నవంబరు 7 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలకేంద్రానికి చెందిన రావిశెట్టి కిషన్‌కు అనారోగ్యంతో వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా ఈ విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధి నుండి రూ.60వేలు మంజూరు చేయించారు. ఈసందర్భంగా మంజూరైన చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. అనంతరం సిఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్, అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జనగామ జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి జయా మల్లేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా రజక చైతన్య సంఘం అధ్యక్షులు ఎద్దునూర్ రవీందర్, బచ్చన్నపేట మైనార్టీసెల్ అధ్యక్షుడు ఇస్మాయిల్, జనగామ జిల్లా మాజీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మధు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిర్రా హనుమంతరెడ్డి, యూత్ నాయకులు బాల్నే నరేష్, లింగాల రాజేందర్‌రెడ్డి, లింగాల వెంకట్ రెడ్డి, ఉదయ్, బాబు పాల్గొన్నారు.

## వందేమాతర గీతాలాపన

నర్మెట, నవంబరు 7 ప్రభాతవార్త :

వందేమాతర గీతరచనకు 150సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నర్మెట మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో పాఠశాలలలో శుక్రవారం గీతాలాపనలు చేశారు. అధికారులు, పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఒగ్గు బీర్ల సంక్షేమసంఘం మండల అధ్యక్షుడిగా బండారిసతీష్

బచ్చన్నపేట, నవంబరు 7 ప్రభాతవార్త :



ఒగ్గుబీర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా బండారి సతీష్‌ను ఎన్నుకోవడంతోపాటు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఒగ్గు బీర్ల సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు బండి వీరస్వామి ఆధ్వర్యంలో ఒగ్గుబీర్ల సంక్షేమసంఘం మండలనూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండారి సతీష్, గౌరవ అధ్యక్షులుగా బండ్రు సిద్దులు, ఒగ్గుఅర్జున్, ఉపాధ్యక్షులుగా బండి పరశురాములు, ప్రధానకార్యదర్శిగా మేకల సిద్దిలింగం, కోశాధికారిగా పోశయ్య, ప్రచార కార్యదర్శిగా ఒగ్గు కొండయ్య, ఇడిమల రవికుమార్, సలహాదారులుగా ఒగ్గు అయిలయ్య, కార్యవర్గ సభ్యులుగా బంధ సత్యనారాయణ, కన్నె అయ్యాలం, ఏనుగుల కనకయ్య, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారుడు చౌదరిపల్లి రోశయ్య, జింగిడి సిద్దులు, చౌదరిపల్లి ఐలయ్య, బండ్రు సత్తయ్య, నోముల ప్రభాకర్, చౌదరిపల్లి మల్లయ్య, బడికె శ్రీనివాస్, బండి ప్రవీణ్, బీర్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో వందేమాతర దినోత్సవం

బచ్చన్నపేట, నవంబరు 7 ప్రభాతవార్త :



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు వందేమాతరం రచించి 150సంవత్సరాలు అయిన సందర్భంగా బచ్చన్నపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో వందేమాతరం ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సృజనకు హెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్స్ స్టెల్లా, డాక్టర్ దీప్తి, డాక్టర్ అరుణ, డాక్టర్ ఉమా, డాక్టర్ ఆదిలక్ష్మి, డాక్టర్ ప్రసన్నకృష్ణ, డాక్టర్ క్రాంతిస్వరూప్, సూపర్వైజర్ జిలాని, అనురాధ, అనామిక, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, సుకన్య పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కార్యాశాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట, కందుకూరి వీరేశలింగం తియాటిక్ కళాశాల, రాజమండ్రి సంయుక్తంగా సరయు ఎడ్యుకేషనల్ ప్రో.వెంకట్స్ .టైమ్ అనే సంస్థల సౌజన్యంతో ఇంటర్నేషనల్ ఇంటెన్సీస్ థీసిస్ రైటింగ్ వర్క్ షాప్ అనే అంశంపై 15 రోజుల అంతర్జాతీయ కార్యాశాలను ఆన్లైన్ విధానంలో కొనసాగించే వర్క్ షాప్ పోస్టర్ ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న కళాశాల అంతర్జాతీయ స్థాయిలో వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నందుకు చీఫ్ పాట్రన్ ప్రొఫెసర్ మల్లం నవీన్, కన్వీనర్



ఎంఎంకే రహీముద్దీన్‌లను ప్రత్యేకంగా అభినందించారు. గత రెండు సంవత్సరాలుగా 100 అడ్మిషన్లు సాధించినందుకు గాను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తీసుకున్న చొరవ,ప్రణాళికలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని కొనసాగించాలని కళాశాలకు అవసరమైన అభివృద్ధిలో ముందుండి నడుస్తానని హామీ ఇచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నవీన్ తో పాటు, అధ్యాపకులు ఎం ఎం కె రహీముద్దీన్, డాక్టర్ కందాల సత్యనారాయణ, ఎస్. కమలాకర్, డాక్టర్ రాంబాబు, డాక్టర్ సోమయ్య, ఎస్ రజిత ఎమ్మెల్యేని కలిశారు.



## నర్సంపేట వార్త

## డాక్టరేట్ పొందిన కండక్టర్ వేణుకు జ్ఞాపిక అందజేసిన డీఎం

నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త



సామాజిక సేవా రంగంలో ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన కండక్టర్ గొలనకొండ వేణుకు ఆర్టీసీ నర్సంపేట డిపో మేనేజర్ కె. ప్రసూనలక్ష్మి శుక్రవారం జ్ఞాపికను అందించి అభినందించారు. గత కొన్నేళ్ల నుండి నర్సంపేట డిపోలో కండక్టర్ గా పని చేస్తూనే వేణు సామాజిక సేవా రంగంలో కొనసాగుతూ వస్తున్నారు. అతని సేవలను గుర్తించి ఇటీవల తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వారు ప్రముఖ సినీ నటులు, మాజీ మంత్రి బాబు మోహన్ చేతుల మీదుగా కండక్టర్ వేణు హైదరాబాదులో గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అతను చేసినటువంటి సామాజిక సేవా దృశ్యమాలికల తోటి తయారు చేయించిన భారీ జ్ఞాపికను తోటి సహోద్యోగులు డీఎం ప్రసూనలక్ష్మి చేతుల మీదుగా వేణుకు అందించారు. ఈ కార్యక్రమంలో డిపో సహాయ మేనేజర్ కె. రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, బొడిగె రాజు, ఎండీ. జానీ పాషా, డ్యాగలవెంకట్రామనర్సయ్య, బూర ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, శ్రీధర్, హరిప్రసాద్, మహేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన టీపీసీసీ సభ్యులు

నెక్కొండ, నవంబర్ 7, ప్రభాతవార్త



పట్టణంలో రామాలయం వెనుక బీసీ కాలనీ కి చెందిన సింగం శ్రావణి ప్రశాంత్‌ల కు నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు మంజురు కాగా సోమవారం వారి ఇంటి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పాల్గొని కొబ్బరికాయలు కొట్టి మంజూరు పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండలఅధ్యక్షులు బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, రామాలయం చైర్మన్ కొమ్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సదానందం, ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్, రావు పోలిశెట్టి బాను, ఓబీసీ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి రాచకొండ రఘు, చల్లా పాపి రెడ్డి, మేరుగు విజయ్, కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు గై లక్షణ్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామరావు, శిరీషరాము మాజీ వార్డ్ సభ్యులు ఇదునూరి దిలీప్, కొంగర దినేష్, బొడ్డుపల్లి యాదగిరి, వడ్డే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త




విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తూ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, శాస్త్రీయ విద్య సాధన, సమానత్వ సమాజ స్థాపన కోసం పోరాడుతూ అమరులైన విప్లవ విద్యార్థి వీరుల ఆశయాలను కొనసాగిద్దామని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విప్లవ విద్యార్థి అమరవీరుల వారోత్సవాలను నవంబర్ 5 నుండి 11 వరకు పురస్కరించుకొని విద్యార్థి అమరవీరుల చిత్రపటాలకు పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు,అలువాల నరేష్ లు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను విద్యార్థి లోకం ఐక్యంగా తిప్పికొట్టాలని అన్నారు. దేశంలో పేద వర్గాల విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ ,బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల చేయకపోవడంతో దళిత, గిరిజన, బడుగు, బలహీన, వర్గాల విద్యార్థుల చదువులకు అర్థాంతరంగా ఆగిపోయే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా కాషాయకరణను విద్యార్థులంతా ప్రతిఘటించాలని కోరారు. పి.డి.ఎస్.యు. నర్సంపేట డివిజన్ నాయకులు సిద్ధార్థ్, రమేష్, శ్యామ్ ,నవీన్,కళ్యాణ్,ఇర్ఫాన్,రాకేష్,రామ్ చరణ్ ,అఫ్జల్, కీర్తి ,శ్వేత,సంధ్య, రవళి, లక్మి,శ్రీజ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నెక్కొండ, నవంబర్ 7, ప్రభాతవార్త



నెక్కొండ పట్టణానికి చెందిన కోడూరి అశోక్ కుమార్ సంధ్యారాణి దంపతుల కుమార్తె కావ్యశరత్‌ల వివాహానికి నర్సంపేట, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరి ప్రసాద్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు. నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, పోలిశెట్టి భానుప్రకాష్, కార్యదర్శి కర్ర చెన్నారెడ్డి, కిసాన్ శాల అధ్యక్షుడు గై లక్ష్మణ్, కెవి సుబ్బారెడ్డి, ప్రభాకర్, బొడ్డుపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అజరామర గీతం వందేమాతర గీతం

నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త



మాతృ భూమి దాస్యశృంకలాలను తెంచేదుకు స్వతంత్రోద్యమ స్ఫూర్తి ని రగిలించిన గీతం వందేమాతర గీతం అని మైక్రో ఆర్టిస్ట్ శ్రీరామోజు జయకుమార్ అన్నారు. బంకించంద్ర చటర్జి రాసిన ఈ గీతం నేటికీ వందేళ్లు పూర్తైన సందర్భంగా మైక్రో ఆర్టిస్ట్ జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామోజు జయకుమార్ బియ్యపు గింజపై 191 ఆంగ్ల అక్షరాలతో రాసిన వందేమాతర గీతంను మరోసారి మననం చేసుకున్నారు. ప్రజలంతా కూడా దేశభక్తిని కోనసాగిస్తూ దేశ ఉన్నతిలో భాగస్వామ్యులుకావాలని జయకుమార్ ఆకాంక్షించారు.

## బహుజన రాజ్యాధికార పార్టీ రద్దు

నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త



బహుజన రాజ్యాధికార పార్టీని రద్దు చేస్తున్నట్లు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను సాంబయ్య ఒక ప్రకటణలో తెలిపారు. నర్సంపేట మండలం నాగుర్లపల్లి గ్రామానికి చెందిన బుర్రి సాగర్ అనే వ్యక్తి తన వ్యక్తిగత ఆలోచనలను అభిప్రాయలను పార్టీ అమలు చేయాలంటూ ఏకపక్ష నిర్ణయాలతో పిడివాదన చేస్తూ పార్టీని తప్పుదోవ పట్టిస్తున్నారని, ఆయన చర్యల వల్ల పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని, తానొక్కడినే పార్టీ అని చెప్పుకుంటూ మెజార్టీ నాయకుల అభిప్రాయలను తీసుకోకుండా రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకటించుకొని అవమాన పరుస్తున్నారన్నారు. భవిష్యత్‌లో పార్టీ పరంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా బహుజన రాజ్యాధికర పార్టీకి సంబంధం లేదని ఆయన అన్నారు.

## సమీకృత ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి స్థల పరిశీలన

నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త



పట్టణంలో డివిజన్ స్థాయి సమీకృత ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించడం కోసం స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం స్థల పరిశీలన చేశారు. రూ.28 కోట్లతో పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఆర్డీవో ఎంఆర్వో, ఎంపిడివో, ఏడీఏ, ఎంఈవో, సబ్‌రిజిస్టర్‌లతో పాటు ఇతర కార్యాలయాన్నింటిని ఒకే చోట నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

## నెక్కొండలో ఘనంగా గీతాలాపన

నెక్కొండ, నవంబర్ 7, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రంలో వందేమాతరం గీతం రచనకు 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఘనమైన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమం నెక్కొండ తహసీల్దార్ కార్యాలయం, జిల్లా పరిషత్ హై స్కూల్ సెంటర్, అలాగే స్థానిక ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడింది. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


# ఆందోళనలో సింగరేణి కార్మికులు

**గైర్హాజరు పేరుతో కార్మికులను తొలగించేందుకు యాజమాన్యం కుట్రలు**

**టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ కాగితపు సురేష్**

**భూపాలపల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త**

గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఫల్యంతో యాజమాన్యం కుట్రపూరితంగా కార్మిక వర్గం పై గైర్హాజర్ పేరుతో కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురిచేసే సర్కులర్ వెంటనే యాజమాన్యం ఉపసంహరించుకోవాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఫిట్ సెక్రెటరీ ఇన్చార్జి కాగితపు సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకుగ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ... సింగరేణిలో కార్మిక వర్గం ఆందోళనకు గురవుతుందని గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు వైఫల్యంతో యాజమాన్యం గైర్హాజర్ సర్క్యులర్ లను తీసుకువచ్చిందని, వార్షిక మాస్టర్లు లీవులు జీతం లీవులు పొగ మిగతా రోజుల్లో కార్మికులు సంస్థను కాపాడేందుకు ప్రాణాలను సైతం పణంగా పెట్టి చెమటోడ్చి ఉత్పత్తి సాధనకు కృషి చేస్తున్నారని అన్నారు. అలాంటి సింగరేణి కార్మికులపై గని లోపల విధులు నిర్వహించే కార్మికులు నెలలో కనీసం 19 మాస్టర్లు చేయాలని గని ఉపరితలంపై పనిచేసే కార్మికులు కనీసం 20 రోజులు విధులకు హాజరుకావాలని లేని పక్షంలో క్రమశిక్షణ చర్యలు చేపట్టే విధంగా సర్కులర్ యాజమాన్యం విడుదల చేసిందని, దీనిపై కార్మిక వర్గం తీవ్ర ఆందోళనకు గురవుతుందని పేర్కొన్నారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఫల్యంతోనే కార్మికుల మెడపై కత్తి పెట్టి విధులు నిర్వహించే విధంగా యాజమాన్యం వ్యవహరిస్తోందని ఆరోపించారు. అవగాహన లేని అధికారులు కార్మికులకు సర్కులర్ వివరాలపై అవగాహన కల్పించకుండా నెల హాజరు శాతం విధులకు హాజరు కాలేదని కుటుంబ సభ్యులతో కలిసి కౌన్సిలింగ్ హాజరు కావాలని కార్మిక కుటుంబాలను ఇబ్బంది పెడుతున్నారని అధికారుల తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు మెడికల్ బోర్డు నిర్వహించకుండా ఉద్యోగ నియామకాలు రాకుండా కార్మిక వర్గం తీవ్ర ఆందోళనకు గురవుతుందని, తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని ప్రభుత్వం కుట్రలు చేస్తుందా అనే విధంగా విఆర్ఎస్ లేదా సి ఆర్ ఎస్ తీసుకువచ్చే కుట్రలు యాజమాన్యం, ప్రభుత్వం చేస్తుందని కార్మిక వర్గం కన్నెర్ర చేయకముందే యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. కార్మిక వర్గం అంతా కలిసి ఐక్యతగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు.






## తాడిచర్ల బొగ్గు గనిని తనిఖీ చేసిన స్టార్ రేటింగ్ అధికారులు

**మల్హర్ రావు, నవంబర్ 7, ప్రభాతవార్త**




మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో టీఎస్ జెన్కో ఆధ్వర్యంలో ఏఎమ్మార్ కంపెనీ నిర్వహిస్తున్న ఉపరితల బొగ్గు గనిలో స్టార్ రేటింగ్ 202425 కు గాను శుక్రవారం బొగ్గు నియంత్రణ అధికారులచే స్టార్ రేటింగ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రాజేంద్ర చోలే ఓఎస్డీ నాగపూర్, ఎస్ మధుసూదన్ జీఎం సేఫ్టీ సింగరేణి, పి. శ్రీధర్ ప్రొఫెసర్ నీట్ వరంగల్, ఎ. క్రిష్ణ మోహన్ ఓఎస్డీ సిసిఓ కొత్తగూడెం, పి. మోహన్ రావు జీఎం మైన్స్, టిజి జెన్కో పాల్గొన్నారు. స్టార్ రేటింగ్ కు సంబంధించిన అన్ని రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే బొగ్గు గని పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం సంబంధిత అధికారులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల బొగ్గు బ్లాక్ 01 వైస్ ప్రెసిడెంట్ ఎ. ప్రభాకర్ రెడ్డి, కె ఎస్ ఎన్ మూర్తి, గని మేనేజర్ జి శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ కె సురేష్ బాబు, వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

## దేశ సమైక్యతకు స్ఫూర్తిదాయకం వందేమాతరం

**సీఐ మల్లేష్**

**ఘనంగా వందేమాతరం వేడుకలు**

**చిట్యాల, నవంబర్ 7 ప్రభాతవార్త :**



దేశ సమైక్యతకు స్ఫూర్తిదాయకం వందేమాతరం గానం అని సీఐ మల్లేష్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో వందేమాతరం 150 వ ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ సిబ్బంది, కాకతీయ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మల్లేష్ మాట్లాడుతూ వందేమాతరం గీతాన్ని ముగించంద్ర చటర్జీ 1875 నవంబర్ 7న రచించినట్లు చెప్పారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన లక్షలాదిమందికి స్ఫూర్తిదాయక మన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం పోషించిన పాత్ర అజరామరణం అన్నారు. మన దేశ భక్తి సామ్రస్యాన్ని మన భావితరాలకు చాటాలని పిలుపునిచ్చారు. అలాగే మండలంలోని మోడల్ స్కూల్, కాకతీయ హై స్కూల్ , ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో వందేమాతరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, గిరి, కానిస్టేబుల్స్ లాల్ సింగ్, సందీప్, ఏ మమత, శ్రావణి, జీ మమత, కాకతీయ హై స్కూల్ రెస్పాండెంట్ రాజ్ మహమ్మద్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన

**భూపాలపల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త**

జాతీయ గీతంగా, దేశభక్తి, ఐక్యత, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలిచిన "వందేమాతరం" గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా స్థానిక భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో వేడుకలు ఘనంగా జరిగాయి. మొదటగా "వందేమాతరం" గేయం విద్యార్థులు,అధికారులు, జియం ఆఫీసు సిబ్బంది కలిసి ఆలపించారు. జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ:"వందేమాతర గేయం దేశాన్ని ఒక్క తాటిపై చేర్చిన గొప్ప పాట అని అన్నారు . 1875 నవంబర్ 7న బంకింమ్‌చంద్ర ఛటర్జీ గారు రాసిన ఈ గేయం భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఉద్రేకపరిచిందన్నారు . ఎన్నో పోరాటాలకు ప్రేరణనిలిచి . దేశమంతటా ఐక్యత, గౌరవం, దేశభక్తి ఆలంబనగా ప్రతీకగా నిలిచిందన్నారు . ఈ గీతానికి ఇప్పుడు 150 ఏళ్ల పూర్తవ్వడం దేశ ప్రజలకు, మన సంస్థ ఉద్యోగులందరికీ గర్వకారణం అన్నారు . ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరిం చుకుని ప్రతి ఒక్కరూ దేశాభిమానం, సమైక్యత స్ఫూర్తితో ముందుకు సాగాలని, దేశ అభివృద్ధి, సంస్థ పురోగతికి కృషి చేయాలని జియం గారు పిలుపునిచ్చారు. ఏరియా ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, ఏరియా ఇంజనీర్ ఎర్రన్న, ఏజీఎం ఎస్ జోతి, రవికుమార్, డీజీఎం పి.రాజేశ్వర్ , ఏరియా సర్వే అధికారి, శైలేంద్ర కుమార్, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ పోషమల్లు ,ఇతర ఉన్నత ఆధికారులు,ఉద్యోగులు,జియం ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు .



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి సాగర్

**చిట్యాల, నవంబర్ 7 ప్రభాతవార్త:**



మండలంలోని వివిధ గ్రామాలలో అనారోగ్యం బారిన పడి మృతి చెందిన మృతుల కుటుంబాలను మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ పరామర్శించారు. అందుకు తండా గ్రామంలో మృతి చెందిన బొమ్మ జగదీష్, దామర శెట్టి సురేష్, దూత్ పల్లి గ్రామానికి చెందిన వేల్పుల సమ్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు . విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి సాగర్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ పులి వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రాజగోపాల్ రావు, లక్కాకుల నారాయణ, లావుడ్య రాజు నాయక్, దాసరి తిరుపతి, పల్లె శశిధర్ రెడ్డి, లావుడ్య రాకేష్, వెంకన్న, నేరెళ్ల సతీష్, అన్న వేన సర్వత్తం తదితరులు ఉన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఫ్లాగ్ డే

**భూపాలపల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త**

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి ఏరియా లో ఫ్లాగ్ డే ను నిర్వహించారాని ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి తెలియజేశారు . స్వాతంత్రానంతరం 1950 నవంబర్ 7వ తేదీన భారతదేశంలోని వివిధ స్కౌటింగ్ సంస్థలు విలీనమై "ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్" అనే ఏకీకృత సంస్థ ఏర్పడిందన్నారు . ఈ చారిత్రక సంఘటనకు గుర్తుగా ఈ రోజును జరుపుకుంటారన్నారు .స్కౌటింగ్ మరియు గైడింగ్ ఉద్యమం యొక్క



ముఖ్య ఆదర్శాలైన క్రమశిక్షణ, సేవా విలువలు మరియు ఐక్యతను యువతలో పెంపొందించడం ఈ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యంఅన్నారు. ఈ రోజున స్కౌట్స్ మరియు గైడ్స్ సభ్యులు, తమ సంస్థ యొక్క కార్యక్రమాలకు మద్దతుగా మరియు ప్రజా అవగాహన కోసం ప్రజలకు జెండా స్టిక్కర్లను పంపిణీ చేసి నిధులు సేకరిస్తారన్నారు . స్కౌట్స్ మరియు గైడ్స్ తమ జెండాను ఎగురవేసి, సంస్థ ఉనికిని, ఆశయాలను గుర్తు చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ క్రాంతి కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, శ్రావణ్ కుమార్ భూపాలపల్లి స్కౌట్ ఇంచార్జ్ డి సంజీవరావు, స్కౌట్ లీడర్స్ రాజమోళి, రేణుక, స్వామి శ్రీనివాసరావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌స్థాయి క్రీడల్లో మానుకోట విద్యార్థుల ప్రతిభ

మహబూబాబాద్ టౌన్,నవంబర్7,(ప్రభాతవార్త):




మహబూబాబాద్ గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మహబూబాబాద్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 17, 14సం॥ విభాగంలో కబడ్డి ప్రథమస్థానం, వాలీబాల్ ప్రథమస్థానం, ఖోఖోలో ద్వితీయస్థానం, క్యారం ప్రథమస్థానం, చెస్ ప్రథమస్థానం, అదేవిధంగా అథ్లెటిక్స్‌లో షాట్‌పుట్ ప్రథమస్థానం డిస్కస్ త్రో ప్రథమస్థానం సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.కిషన్‌నాయక్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను, వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు వట్టం శంకర్‌ను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మండలవ్యాప్తంగా పాఠశాలలో వందేమాతరం గీతాలాపన

గార్ల,నవంబర్7,(ప్రభాతవార్త):



మహాకవి బంకిమ్‌చంద్ర ఛటర్జీ రచించిన రచించిన వందేమాతర గీతం 150ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ పాలనలో దేశ స్వాతంత్ర కోసం పోరాటంలో స్వాతంత్ర సమరయోధులకు, ప్రజలకు వందేమాతర గీతం ఒక ఆయుధంగా స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందన్నారు. వందేమాతరం గీతాన్ని బంకిమ్‌చంద్ర ఛటర్జీ ఆనంద్ మట్ నవల నుండి గ్రహించి రచించి దేశ ప్రజలకు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక శాస్త్రంలో గోల్డ్‌మెడల్ అందుకున్న క్రాంతి రణదేవ్

చిన్నగూడూరు,నవంబర్7,(ప్రభాతవార్త):

చిన్నగూడూరు మండలకేంద్రానికి చెందిన మోడెం వెంకన్న-విజయల కుమారుడు మోడెం క్రాంతి రణదేవ్‌కు శుక్రవారం కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఎం.ఏ సామాజిక శాస్త్రంలో ప్రథమ విభాగంలో ఉత్తీర్ణత సాధించినందుకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, వి.సి ఉమేష్‌కుమార్ చేతుల మీదుగా గోల్డ్‌మెడల్ అందుకున్నాడు. క్రాంతి కుమార్ పాఠశాల విద్య ఖమ్మంలోని బేబీమూన్, మౌంట్ ఫోర్ట్, త్రివేణి హైస్కూల్, ఇంటర్మీడియెట్ శ్రీచైతన్య కాలేజి, బీటెక్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కాలేజి హైదరాబాద్, లా అంబేద్కర్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో చదువుకున్నాడు. గోల్డ్‌మెడల్ అందుకున్న క్రాంతికి గ్రామ ప్రజలు, బంధువులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.



## లో ఓల్టేజ్ సమస్య పరిష్కారంకై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

బయ్యారం,నవంబర్7,(ప్రభాతవార్త):



బయ్యారం మండలకేంద్రంలోని కాకతీయ నగర్‌లో విద్యుత్ లోఓల్టేజ్, ఓవర్ లోడ్ సమస్యను తీర్చడానికి సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన అదనపు 100కేవిఏ ట్రాన్స్ ఫార్మర్‌ను విద్యుత్‌శాఖ డిఈ హీరలాల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు వ్యవసాయ బావుల వద్ద, ఇళ్ల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యుత్ సమస్యలుంటే సంబంధిత అధికారికి, విద్యుత్‌శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 1912కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏడిఈ రమేష్, ఏ.ఈ సుమన్, సబ్ ఇంజనీర్ సందీప్, లైన్ ఇన్‌స్పెక్టర్ ఎం.డి సలీం, సిబ్బంది సురేష్, గోపాల్, విద్యుత్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతర గీతాలాపన

పర్వతగిరి, నవంబర్ 7, ప్రభాతవార్త



స్థానిక మండల కేంద్రం లోని జెడ్పిఎస్ఎస్ పర్వతగిరి, ప్రాథమిక పాఠశాల పర్వతగిరి ఆధ్వర్యంలో బంకింగ్ చంద్ర చటర్జీ వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సామూహిక వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఇన్చార్జ్ హెడ్ మాస్టర్ పాక రమేష్ బాబు మాట్లాడుతూ 1875లో రచించిన వందేమాతర గీతం 1905లో వందేమాతర ఉద్యమంగా మారి స్వాతంత్రం సిద్ధించడంలో ప్రముఖ పాత్ర వహించిందని దేశభక్తిని పెంపొందించడంలో ఇప్పటికీ ప్రజలలో ఈ గీతం జీవించి ఉందని ప్రతి భారతీయుడు తన దేశం పట్ల భక్తిని కలిగి ఉండాలని ఉపదేశించారు. ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ వెంకటరమ ణారెడ్డి పర్వతగిరి గ్రామ పంచాయతీ సెక్రెటరీ రఘు గారు ఉభయ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డీఎఫ్‌వోను మర్యాదపూర్వకంగా కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు

పర్వతగిరి, నవంబర్ 7, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా డీఎఫ్ఓని మర్యాద పూర్వకంగా కలిసిన పర్వతగిరి మండల ముదిరాజ్ సంఘం మండల నాయకులు (డిఎఫ్ఓ) శ్రీపతిని కలిసి పర్వతగిరి మండల పరిధిలోని చెరువులలో కుంటలలో జరిగిన చేపల నష్టాన్ని వివరించారు. దానికి వారు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని సానుకూలంగా స్పందించి ఈ సందర్భంగా వారిని శాలువాతో పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు. నిరటి వెంకన్న అల్లాడి ఎల్ల స్వామి. గుర్రం యాదగిరి. మండల యువత అధ్యక్షులు పిట్టల రాజు.చౌటపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తోటరాజు ఏనుగల్లు ధోని దేవేందర్ కొంకపాక సంఘం అధ్యక్షులు బండారి దేవేందర్. కల్లెడ సంఘ అధ్యక్షులు తవిటి వెంకన్న.చింతనెక్కొండ అధ్యక్షులు ముద్రబోయిన యాకయ్య. అన్నారం సొసైటీ అధ్యక్షుడు కనుకుంట్ల అశోక్ పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## స్వాతంత్రోద్యమంలో వందేమాతర గీతం కీలకం

మహబూబాబాద్ టౌన్,నవంబర్7,(ప్రభాతవార్త):



భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భారత స్వాతంత్ర, స్వదేశీ ఉద్యమంలో వందేమాతర గీతం ప్రముఖ నినాదంగా మారిందని బీజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు అన్నారు. వందేమాతర గీతం 150ఏళ్లు పూర్తిచేసుకున్న నేపథ్యంలో శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు క్యాచువల్ శ్యాంసుందర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్‌గౌడ్, గద్దం అశోక్‌కుమార్, ఒర్సు పద్మ, సతీష్, దార హిందుభారతి, పల్లె సందీప్‌గౌడ్, అజయ్‌కుమార్, జహిందర్‌నాయక్, రమేష్, కిషన్‌నాయక్, గంగాధర్, సుధాకర్, శ్యామ్, రవి, నరేష్‌నాయక్, రేష్మ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా వస్తువుల పంపిణీ

మహబూబాబాద్ టౌన్,నవంబర్7,(ప్రభాతవార్త):



మహబూ బాబాద్ మండలంలోని కంబాలపల్లి ప్రాథమిక పాఠశాలలో పూర్వ విద్యార్థి చౌడవరపు వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థంగా వారి సతీమణి సుమలత, కుమారుడు సాయికృష్ణ, కుటుంబ సభ్యులు పాఠశాల విద్యార్థులకు శుక్రవారం క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ మాట్లాడుతూ వెంకటేశ్వర్లు ఆశయాన్ని కొనసాగించాలని వారి కుటుంబ సభ్యులు క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మంచాల రాధాకృష్ణ, మంచాల విజయలక్ష్మి, కుమార్తె పూజిత, అల్లుడు నాగేంద్రబాబు, స్నేహితులు చిరంజీవి, చీరిక ఉపేందర్‌రెడ్డి, నీలం రమేష్, గ్రామస్తులు మంజుల, ఉపాధ్యాయ బృందం రవి, రాధిక, సువర్ణ, శ్రీజ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లేబర్‌కార్డుల పంపిణీ

మహబూబాబాద్ టౌన్,నవంబర్7,(ప్రభాతవార్త):



న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం భవన నిర్మాణ కార్మికులకు శుక్రవారం లేబర్‌కార్డులు పంపిణీ చేశారు. నిర్మాణ రంగంలో పనిచేసే ప్రతి కార్మికునికి విధిగా లేబర్‌కార్డు తీసుకోవాలని, ఈ కార్డు ద్వారా ప్రతి కార్మికుడు లబ్దిపొందాలని సూచించారు. కార్డు పొందుటకై ఏజెంట్లను ఆశ్రయించకుండా న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయిస్తే వారు కార్మికశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని లేబర్‌కార్డులు పంపిణీ చేసే విధంగా చూస్తారని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అధికారి దాసరి నాగేశ్వరరావు తెలిపారు. రాజ్‌కృష్ణ, న్యాయవాది మోహన్, రామారావు, మేకల శ్రీనివాస్, యుగంధర్‌లు పాల్గొన్నారు.

# రాష్ట్ర కార్మిక సమావేశంలో పాల్గొన్న నాయకులు

వరంగల్ సిటీ నవంబర్7 ప్రభాతవార్త



నిర్మాణ రంగాల కార్మికుల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తున్న కామల్ల ఐలన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర సమావేశంలో జిల్లా భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్ జిల్లా ఇన్చార్జి వేములకొండ సంపత్,జిల్లా అధ్యక్షులు చిలువేరు రాజేందల్ మాట్లాడుతూ కార్మిక సమస్యలు,సంక్షేమం కోసం ఎన్నో ఏండ్లుగా చేస్తున్న పోరాటానికి ఫలితం లేకుండా పోతుందని అన్నారు.దీనికి గల ప్రధాన కారణం అధికారం చేపడుతున్న ప్రభుత్వాలు ప్రధాన కారణం అని అన్నారు.కార్మిక సమస్యలను ఎన్నిసార్లు విన్నవించుకున్న పరిష్కారం చూపడం లేదని పైగా అన్యాయం చేసే ప్రయత్నమే తప్ప కార్మికులకు న్యాయం చేస్తాలేరని విమర్శించారు. దానికి ప్రధాన కారణం లేబర్ ఇన్సూరెన్స్ ను ప్రైవేటు కంపెనీలకు అప్ప జెప్పడం,నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చి కార్మికులను మోసం చేయాలని చూడడం కాదా అని అన్నారు.బ్రోకర్లకు అడ్డగా మారుస్తూ నిజమైన కార్మికులను మోసం చేస్తూ, ఇన్సూరెన్స్ దరఖాస్తులను పెండింగ్లో పెట్టడం,అసలైన కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని అన్నారు.ఇప్పటికైనా ఈ నాయకులు చెప్పే మాటలు వినడం కాకుండా కార్మికులమే ఐక్యతగా నిలబడతూ కార్మిక సమస్యల పరిష్కారానికై ఏకం కావాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి అజిముద్దీన్,జిల్లా కోశాధికారి జెరిపోతుల బిక్షపతి,జిల్లా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మెంతా తుఫాన్ వల్ల తీవ్ర నష్టం కెనాలి పనులుపూర్తి చేయాలి

మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



భీమదేవరపల్లి నవంబర్ 7ప్రభాతవార్త: మెంతా తుఫాన్ ప్రభావంతో రైతన్నకు తీవ్ర నష్టం వాటిల్లిందని సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రోజున సిపిఐ మండల నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దేవాదుల ప్రాజెక్టు కెనాల్ కుప్పకూలిపోవడం, రహదారులన్నీ తెగిపోవడం, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వరి పంట కుత్రిమ నష్టం వాటిల్లి రైతన్నకు తీవ్రంగా నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్నకు నష్టపరిహారంగా ఎకరాకు 10000 కాకుండా 25వేల చొప్పున చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవాదుల ప్రాజెక్టు కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశంలోనే కేరళ రాష్ట్రం అన్ని రంగాలలో పురోగతి చెందిందని క్రమశిక్షణ కలిగిన రాష్ట్రమని దేశానికి ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. రాష్ట్ర బస్ జాతను జయప్రదం చేయండి: సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి సిపిఐ వందేళ్ళ ఉత్సవాల సందర్భంగా ఈ నెల 19న జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర బస్ జాతను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా నాయకులు ఉటుకూరి రాములు కర్రే లక్ష్మణ్ యెన్ ఏ స్టాలిన్ జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొంగల రామచంద్ర రెడ్డి సిపిఐ మండల కార్యదర్శి ఆదరి రమేష్ చిలుకా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కాజీపేట రైల్వే పోలీస్ స్టేషన్ లో వందేమాతరం గీతోపదేశం

నవంబర్ 7 కాజీపేట్ మండల్ (ప్రభాత వార్త)



కాజీపేట రైల్వే పోలీస్ స్టేషన్ లో శుక్రవారం వందేమాతరం జాతీయ గీతోపదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.మన భారత జాతీయగీతం.వందేమాతరం బంకించంద్ర ఛటర్జీ సంస్కృతంలో స్వరపరిచిన వందేమాతరం గీతం, స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. వందేమాతరం జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా దక్షి ణ మధ్య రైల్వే ఎస్పి,వందన దీప్తి ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్ వి.నరేష్ కుమార్,ఆర్పి,ఎస్ఐ,ఎం.అభినవ్ లతోపాటు సిబ్బంది పాల్గొని వందేమాతరం జాతీయ గీతోపదేశం చేశారు.

## స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన

**వందేమాతరం గీతం**

నవంబర్ 7 కాజీపేట్ మండల్ (ప్రభాత వార్త)



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దొంతి దేవేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్, ఆధ్వర్య లో భారీ ర్యాలీ కాలోజీ జంక్షన్ నుండి ప్రారంభమై అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించారు.అనంతరం నిర్వహించిన సభలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మేయర్,మాజీ ఎమ్మెల్యే,తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఆ రోజుల్లో వందేమాతరం నినాదం ఆంగ్లేయుల గుండెల్లో రైలు పరిగెత్తించింది అని ఆ స్ఫూర్తి నినాదం నేటికీ 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంది.కావున దేశ మొత్తం మీద 120 కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీంట్లో ప్రతి ఒక్క భారత పౌరుడు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ నాగపూరి.రాజమౌళి గౌడ్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను.సంతోష్ రెడ్డి,గంగాడి.కృష్ణారెడ్డి,నిషిధర్ రెడ్డి,చౌడ.రమేష్, బలరాం.యోగానంద,రవి కిరణ్ గౌడ్,చాడా.స్వాతి వసంత,మురళి,నాగపూరి.వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్రోద్యమంలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన వందేమాత గీతం

**ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

నవంబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

స్వాతంత్రోద్యమంలో దేశ ప్రజలందరికీ వందేమాతర గీతం ఉద్యమ స్ఫూర్తి నింపిందని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను అన్నారు. శుక్రవారం రీజినల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందేమాతర గీతం నేటితో శుక్రవారంతో 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, కేంద్ర ప్రభుత్వం 150 సంవత్సరాల వందేమాతర ఉత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయంలో భాగంగా ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ఆదేశాల ప్రకారం శుక్రవారం ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో రీజన్ మేనేజర్ అధ్యక్షతన ఉత్సవాన్ని జరుపుకున్నారు. రీజినల్ మేనేజర్ డి. విజయభాను తో పాటు పిఒ డి. సైదులు, ఏవో రవీందర్, పిఒ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ వీరన్న, ఏవో ఆఫీస్ సూపరెంటెంట్ సురేందర్, ఎల్లయ్య , ఆర్.ఎం. పిఎ రమేష్, ఆర్.ఎం. ఆఫీస్ సెక్యూరిటీ హెడ్ గార్డ్ బాసాని రవి తోపాటు ఆర్.ఎం ఆఫీస్ సిబ్బంది, పీఓ ఆఫీస్ సిబ్బంది, ఏవో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## వందేమాతరం గీత కార్యక్రమం

భీమదేవరపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త:



వందేమాతర గీతానికి 150 ఏళ్ల వేడుక కార్యక్రమం గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలోఘనంగా నిర్వహించారు. శుక్రవారం రోజున వందేమాతర గీతం 150 ఏళ్ళ పూర్తి చేసుకున్న సందర్భంగా మండల బిజెపి నాయకులు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ పాఠశాలలో వందేమాతర గీతాన్ని ఆలాపించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. స్వాతంత్ర ఉద్యమానికి స్ఫూర్తిగా జాతీయ గౌరవాన్ని ఐక్యతను పెంపొందించేందుకు వందేమాతర గీతం రచించడం జరిగిందని 150 సంవత్సరాల వేడుకను ఈ నెల ఏడు నుండి వచ్చే సంవత్సరం నవంబర్ 7 వరకు ఈ సంవత్సరం పదుకున్న దేశవ్యాప్తంగా జరుగుతాయని అన్నారు. వందేమాతర గీతం రచించిన బక్కించండి జాతీయ గేయం వందేమాతరం 20 25 నాటికి 150 సంవత్సరాలు చేసుకుంటుందని ఆ కాలంలో వందేమాతరం మాతృభూమి బలం శ్రేయస్సు దైవత్వానికి ప్రత్యేకంగా నిలిచిందని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూరి చందర్ మండల బిజెపి నాయకులు ములుగు సంపత్ భువనగిరి రాంబాబు పాపారావు ఉదయ్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వందేమాతరం గీతాన్ని ఆలపించిన స్కూల్ విద్యార్థులు

వరంగల్ సిటీ నవంబర్7 ప్రభాతవార్త



బంకించంద్ర ఛటర్జీ దేశభక్తి గీతం వందేమాతరం రచించి 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ట్రినిటీ విద్యార్థులు గీతాలాపన చేశారు.దేశ స్వాతంత్రోద్యమంలో దేశవాసులందరికీ స్ఫూర్తిని నింపిన బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం శుక్రవారంతో 150 ఏళ్ళ పూర్తిచేసుకుంది. కేంద్ర ప్రభుత్వం వందేమాతరం 150ఏళ్ల ఉత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించడంతో కిలా వరంగల్ మండలం తిమ్మాపూర్ హవేలి లక్ష్మీ పురం లోని ట్రినిటీ పాఠశాల వారు ర్యాలీ తీయడం జరిగింది.ఇందులో భాగంగా ట్రినిటీ పాఠశాల యాజమాన్యం ,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరంవందేమాతరం గీతాన్ని బంకిం చంద్ర చేటర్జీ తన ఆనంద్ మట్ పుస్తకంలో లికించడం జరిగిందని విద్యార్థుల కు తెలిపారు.

## 63 డివిజన్ లో ఉచిత వైద్య శిబిరం

నవంబర్ 7 కాజీపేట మండల్(ప్రభాతవార్త)

63వ డివిజన్లోని అంబేద్కర్ నగర్ కాలనీలో కార్పొరేటర్,విజయ శ్రీ సయ్యద్ రజాలి, ఆధ్వర్యంలో మెడికేర్ కొలంబో హాస్పిటల్ వారిచే జూనియర్ మెడికోస్,63 డివిజన్ కాలనీ వాసులకు ఉచితంగా, షుగర్,బిపి,థైరాయిడ్,కార్డియాలజీ,పేషంట్స్ ఎంతమంది ఏ జబ్బుతో బాధపడుతున్నారో తెలుసుకొని ఇంటింటికి వెళ్లి సర్వే చేసిన జూనియర్ మెడికోస్ ఈ యొక్క కార్యక్రమానికి 63వ డివిజన్ కార్పొరేటర్, విజయ శ్రీ సయ్యద్ రజాలితో,డాక్టర్లు మెడికో విద్యార్థి, విద్యార్థినులు, కాలనీ పెద్దలు నీరెడ్డి,సాయిరాజ్,ప్రవీణ్ కుమార్,రామస్వామి, సామ్యూల్,తదితరులు పాల్గొన్నారు

## యువజన ఉత్సవాల్లోనూ గురుకుల విద్యార్థుల టాప్

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలంలోని తాటి పల్లి బాలికల గురుకుల విద్యార్థులు విద్యారంగం తో పాటు, క్రీడాపోటీలలోనూ అద్భుతమైన ప్రతిభ కనబరచగా, వీటికి తోడుగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అవుతున్నారు,శుక్రవారం రోజు జగిత్యాల జిల్లా కేంద్రంలో యువజన ఉత్సవాలలో నిర్వహించిన గ్రూప్ డాన్స్ లో గురుకుల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు, గ్రూపు డాన్స్లో హారిక, రసజ్ఞ ,చరణ, అమూల్య, ప్రణవి, రమ్య ,ప్రణవి ,లక్ష య, సంధ్య, అలేఖ్య, అరుంధతి, విద్యార్థులు పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు, అంతే కాకుండా, గ్రూప్ సాంగ్ లో ద్వితీయ స్థానం సాధించిన వారిలో రమ్య ,అరుంధతి, హారిక ,సంధ్య ,మేఘన, అమూల్య, రసజ్ఞ, లక్షయ, చరని, ప్రవళి పాల్గొన్నారనీ, కవిత్వంలో మేఘన విద్య స్థానంలో, కథలు రాయడంలో మేఘన తృతీయ స్థానంలో నిలిచారని, వచ్చే సంవత్సరం జనవరి నెలలో జరిగే రాష్ట్రస్థాయి గ్రూప్ డాన్స్ లో కూడా విద్యార్థులు అవకాశం లభించిందని ప్రిన్సిపాల్ వివరించారు,

## వివాహ వేడుకల్లో పాల్గొన్న తుడి లచ్చన్న

గంగాధర,ప్రభాత వార్త:



గంగాధర మండలం గోపాల్ పల్లి గ్రామానికి చెందిన గుండెల్లి మల్లేశం అన్న తిరుపతి కూతురు వివాహానికి హాజరైన సామాజికవేత్త తుడి లచ్చన్న నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో టీ యల్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సరఫరా నిలిపివేత

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం తక్కలపల్లి విద్యుత్ సబ్స్టేషన్ లో అదనంగా మంజూరైన 5 ఏం వి ఏ అదనపు ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు పనులను శనివారం రోజు నిర్వహిస్తున్న దున శనివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిరుపై వే యడం జరుగు తుందని దీనివలన తక్కలపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని తకలపల్లి, మేడమ్పల్లి ,మానాల, గ్రామాలకు, అలాగే మల్యాల క్రాస్ రోడ్డు లోని సబ్ స్టేషన్ లో నెలవారి మరమ్మత పనుల నిర్వహణ చేపడుతున్న మధ్యాహ్నం 2: 30 నుండి 4 గంటల వరకు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, దీనివలన మల్యాల, ముత్యం పేట, రాజారం ,నూకపల్లి, మల్యాల క్రాస్ రోడ్ గ్రామాలలో వినియోగదారులకు అలాగే వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని మల్యాల విద్యుత్ ఏ ఈ దయానంద్ కోరారు,

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్లినిక్ డే

మల్యాల , ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం క్లినిక్ డే నిర్వ హించారు, ఈ సందర్భంగా గర్భిణీలకు ఆరోగ్య పరి శీలనతో పాటు అవసరమైన పరీక్షలు నిర్వహించి, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు, సమాజ ఆరోగ్యాన్ని మీరు పరిచయం దిశగా ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మునుముందు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి మోనిక తెలిపారు,

## ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభను విజయవంతం చేయాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఈనెల 26న ఢిల్లీలో నిర్వహించనున్న రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా తలపెట్టిన రాజ్యాంగ హక్కుల సాధన సభకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని మాల మహానాడు నాయకులు తొగరు స్వామి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు ఢిల్లీ సభ పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత పార్లమెంటుకు డా.బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని, జాతీయ స్థాయిలో మాలమహర్ అనుబంధ కులాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ వర్గీకరణ రోస్టర్ జీవో 99, జీవో 29



రాజ్యాంగ వ్యతిరేకమని, వీటిని తక్షణమే పునఃసమీక్షించాలని నిరసన తెలియజే యనున్నట్లు పేర్కొన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని 15 శాతం నుండి 20 శాతానికి పెంచాలన్నారు. దళితులపై దాడులు అరికట్టి, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, న్యాయస్థానాల్లో, రాజ్యసభలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కరెన్సీ నోట్లపై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను ముద్రించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సహకారాలు అందించాలని పేర్కొన్నారు. రాజ్యాంగ పీఠికను ప్రేయర్లలో తప్పకుండా చదివేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు జూపాక శ్రీనివాస్, సొల్లు బాబు, బత్తుల సమ్మయ్య, డాక్టర్ రమేష్, కత్తరమళ్ళ సదానందం, సొల్లు దశరథం, కోడం నరసింగం, జూపాక నరసింగం తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో రిటైర్డ్ డీఎస్పీ మృతి

-- స్థానిక ఎస్ఐ నివాళి...



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ డీఎస్పీ గడ్డం రామస్వామి (73) శుక్రవారం వీణవంక మండల కేంద్రంలోని స్వగృహంలో తుది శ్వాస విడిచారు. కానిస్టేబుల్ గా విధుల్లో చేరి అంచెలంచెలుగా హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ, ఎస్ఐ, సిఐ, డీఎస్పీ గా పదోన్నతి పొంది 2011 లో డీఎస్పీ గా రిటైర్మెంట్ అయ్యారు. కాగా మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. డీఎస్పీ మరణ వార్త సమాచాంర అందుకొన్న వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి ఆయన పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## ఎస్జీఎఫ్టి పోటీలో జాతీయ స్థాయికి ఎంపికైన సంగీత



**కమలాపూర్, ప్రభాత వార్త:** 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలలో టిజి మోడల్ స్కూల్ కమలాపూర్ విద్యార్థిని మౌటం సంగీత సీఈసీ సెకండ్ ఇయర్ అండర్ - 19 విభాగం వాలీబాల్ క్రీడల్లో రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయిలో మధ్యప్రదేశ్ లోని ఆదర్శ గద్వాల్, నర్సింగాపూర్ లో నవంబర్ 13 నుండి 17 తేదీల్లో జరిగిన పోటీలలో పాల్గొంటున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనిత తెలిపారు. జాతీయస్థాయిలో కూడా మంచి ప్రతిభను ప్రదర్శించి కళాశాలకు, గ్రామానికి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయ బృందం రాజు, తల్లిదండ్రులు కోరుతూ అభినందనలు తెలిపారు.

## రేవంత్ రెడ్డి జన్మదినం వేడుకలను విజయవంతం చేద్దాం. శైలజారెడ్డి.

మంగపేట నవంబర్7, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణఅభివృద్ధి,స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని గ్రామ కమిటీ మహిళ అధ్యక్షురాలు మిరియాల శైలజారెడ్డి కోరారు. నేడు ఉదయం 10 గంటలకు కమలాపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ రథసారధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. పేదల పెన్నిధి. అనునిత్యం ప్రజల కోసం పనిచేసే ఏకైక నాయకుడు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకుందామని ఆమె పిలుపు నిచ్చారు. జిల్లా సీనియర్ నాయకులు. మండల సీనియర్ నాయకులు. గ్రామ సీనియర్ నాయకులు. యువజన నాయకులు, గ్రామ మహిళా నాయకురాలు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు. గ్రామ ప్రజలు పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు తాటి పెల్లి గురుకుల విద్యార్థిని ఎంపిక

మల్యాల, ప్రభాత వార్త



ఇటీవల హన్మాజీపేట లో జరిగిన ఎస్.జి.ఎఫ్. ఉమ్మడి కరీంనగర్ అండర్ 17 కబడ్డీ బాలికల విబాగంలో ప్రతిభ కనబరిచిఈనెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక లో జరిగే రాష్ట్ర స్థాయి పాఠశాలల అండర్ 17 కబడ్డి పోటీలకు మల్యాల మండలం తాటి పెల్లి గురుకుల పాఠశాల కు చెందిన మనిషా అనే విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మానస ,పి.ఇ. టి.మధులిక తేలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాద్యాయులు, ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కి ఎంపికైన మనీషాను అభినందించారు.

## విద్యార్థుల ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన

మల్యాల , ప్రభాత వార్త

మల్యాల మండలం కేంద్రంలో ని బ్లాక్ చౌరస్తా వద్ద శుక్రవారం మల్యాల సిఐ నీలం రవి,ఎస్ఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో 150 వ జాతీయ వందేమాతరం పూర్తి చేసుకున్న సందర్భంగా వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో పాటు స్థానిక ప్రజలు కలిసి జాతీయ వందేమాతరం గీతాలాపన చేశారు,అంతేకాకుండా స్థానిక గ్రామపంచాయతీ వద్ద, మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల తోపాటు కార్యాలయాలలో కూడా గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు

## గవర్నర్ పర్యటన బిసి నాయకుల ముందస్తు అరెస్టు

**చొప్పదండి ప్రభాతవార్త,** రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన నేపథ్యంలో బీసీ సంఘాల నాయకులను పోలీస్ లు ముందస్తు అరెస్టు చేశారు గవర్నర్ శుక్రవారం శాతవాహన యూనివర్సిటీకి సంబంధించిన 2 వ స్నాతకొచ్చవ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకాను నేపథ్యంలో గవర్నర్ వస్తే తమను ముందస్తుగా అరెస్టు చేయడం ఏంటని ప్రజాస్వామ్యంలో నిరసనలు ధర్నాలు తెలుపు హక్కు అందరికీ ఉందని అరెస్ట్ అయిన బీసీ సంఘం నాయకులు కరీంనగర్ జిల్లా బిసి సంఘం ఉపాధ్యక్షులు ఆకుల సురేష్ చొప్పదండి మండల బీసీ సంఘం అధ్యక్షులు ఏ గొల్లపు రాజకుమార్ అన్నారు

# దేశభక్తిని మరింత పెంపొందించే విధంగా వందేమాతరం సామూహిక గీతాలపన

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




దేశభక్తిని మరింతగా పెంపొందించే కార్యక్రమంగా వందే మాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సామూహిక వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజలలో దేశభక్తి భావాన్ని పెంపొందించడానికి, భారత చరిత్రలో వందే మాతరం గీతానికి ఉన్న విశిష్ట స్థానాన్ని తెలియజేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ పట్ల ప్రజల్లో ఉత్సాహం గుండెల నిండుగా జాతీయ భావం నెలకొందని ఆయన వెల్లడించారు. జాతీయ భావన, ఐక్యత, సామూహిక భావం పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఐక్యతకు దోహదపడతాయని తెలిపారు. వందేమాతర గీతం భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రజల్లో దేశభక్తి భావాన్ని రగిలించిన గీతమని, స్వాతంత్ర్య సమరయోధులందరిలో ఉత్సాహానికి, శక్తికి ప్రతీకగా నిలిచిందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ,శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ఆధునిక పంటల వైపు మళ్ళించడంలో అవగాహన కల్పించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



రైతాంగాన్ని ఆధునిక పంటలవైపు మళ్లించడంతో అవసరం మేర మందుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించడంలో ఫర్టిలైజర్ దుకాణం డీలర్ల పాత్ర చాలా కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడి ఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇన్‌పుట్ డీలర్లకు నిర్వహించిన "దేశీ డిప్లమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీస్ ప్రోగ్రామ్"లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని ఇన్పుట్ డీలర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 6 బ్యాచ్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామాలలో పురుగుమందు దుకాణాలు నిర్వహించుకోవడానికి అవకాశం లభించిందని 7వ బ్యాచ్ లోని వ్యక్తులు సైతం వ్యవసాయ సైంటిస్టులచే నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు హాజరు కావాలని సూచించారు. వ్యవసాయ రంగంలో కొత్త వరవడికలు నేర్చుకొని గ్రామీణ స్థాయిలో రైతాంగానికి వెన్నుదన్నుగా నిలవాలని స్పష్టం చేసారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు వాడకం వంటి అంశాలపై సరైన అవగాహన కలిగించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇన్‌పుట్ డీలర్లు రైతులకు నమ్మకమైన సమాచారం, నాణ్యమైన ఉత్పత్తులు అందించి వ్యవసాయ ఉత్పత్తులు పెంచడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. అలాగే వ్యవసాయ రంగం ఆధునికత వైపు దూసుకుపోతున్న ఈ కాలంలో, ప్రతి ఇన్‌పుట్ డీలర్ రైతుల మిత్రుడిగా, మార్గదర్శిగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ,జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఔత్సాహిక డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్క్రీనింగ్‌తోనే క్యాన్సర్‌పై విజయం

**-జిల్లా వైద్యశాఖ అధికారి రవిరాథోడ్**

మహబూబాబాద్ టౌన్,నవంబర్7,ప్రభాతవార్త:



స్క్రీనింగ్‌తోనే క్యాన్సర్‌పై విజయం సాధ్యమవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని డియంహెచ్‌వో మాట్లాడుతూ సమాజంలో జీవనశైలిలో మార్పులు రావడంతో అసంక్రమిత వ్యాధులు పెరుగుతున్నాయని బి.పి, షుగర్‌లతో పాటు క్యాన్సర్ కేసులు కూడా గణనీయంగా నమోదు అవుతున్నాయని అన్నారు. మారుతున్న ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్లు, మత్తుపదార్థాల వినియోగం, వంశపారంపర్య కారణాల వల్ల ప్రతి యేడాది అధిక సంఖ్యలో క్యాన్సర్ కేసులు గుర్తింపబడుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం 18ఏళ్లకు పైబడిన వారందరికి ఉచితంగా నోటి, రొమ్ము, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయం కల్పిస్తుందని, మీ ఇంటి వద్దకు వస్తున్న ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని మీ సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఈ పరీక్షలు ఉచితంగా చేయబడుతాయన్నారు. ఏమైనా అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే మెడికల్ కాలేజి ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్స్‌కి రిఫర్ చేసి తక్షణమే ప్రత్యేక ఉచిత వైద్య సదుపాయం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

రఘునాథపల్లి, నవంబరు 7 ప్రభాతవార్త :



రఘునాథపల్లి ఐకేపీ ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్‌లను పరిశీలించి ఎప్పటికప్పుడు వచ్చే ధాన్యం వివరాలను అలాగే కొనుగోలు అయిన వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు అకాల వర్షాల నేపథ్యంలో తేమ వచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా కొనుగోలుచేసి ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలన్నారు. సరిపడా టార్పాలిన్ లను అందుబాటులో పెట్టుకోవాలని, వర్షం వచ్చే సూచనలు తెలిసినప్పుడు కేంద్రంలో ఉన్న ధాన్యంతడవకుండా వెంటనే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్‌వెంట మండల తహసీల్దార్ ఫణికుమార్ పాల్గొన్నారు.

# జిల్లాలో లాంఛనంగా చేపపిల్లల విడుదల

**- రిజర్వాయర్లలో చేపపిల్లలు**

**వదిలిన ఎమ్మెల్యే కడియంశ్రీహరి**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లాలో ఉచిత చేపపిల్లల విడుదల కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు. ఈసందర్భంగాఘనపూర్, గండి రామరామ్ రిజర్వాయర్‌లో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోందన్నారు. ఈ రిజర్వాయర్ ద్వారా ఏటా సుమారు నాలుగు వందల టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతుందని, దాదాపు నాలుగుకోట్ల రూపాయల విలువైన చేపలు మార్కెట్లోకి వస్తున్నాయని తెలిపారు. మత్స్యకారుల ఆదాయం పెరగడంకోసం చేపలను పెంచడంతో పాటు మార్కెటింగ్ సదుపాయాలు, రవాణా సౌకర్యాలు కల్పించేలా అధికారులను సూచించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఘనపూర్ రిజర్వాయర్ పరిధిలో 319 మహిళా సంఘాల సభ్యులు, 700మంది మత్స్యకార సంఘ సభ్యులు, మరో 300మంది సభ్యత్వంకోసం అప్లై చేసుకున్నారని, మొత్తం 1300మంది మత్స్యకారులు నెలకు పదివేల రూపాయలకు పైగా సంపాదించే స్థాయికి చేరుకోవడం సంతోషకరమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష మాట్లాడుతూ జిల్లా లోని మొత్తం 736చెరువులు, 9రిజర్వాయర్‌లలో 2కోట్ల 72లక్షల చేప పిల్లల విడుదల లక్ష్యం కాగా శుక్రవారం లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, మొత్తం ప్రక్రియ ఈ నెలాఖరి వరకు పూర్తవుతుందన్నారు. ఈచేప పిల్లల విడుదల వల్ల 190మత్స్యకారుల సహకార సంఘాల్లోని 19వేల సభ్యులతోపాటు వీరిమీద ఆధారపడిన దాదాపు 80వేల మత్స్యకార్మికుల జీవనోపాధి మెరుగుపడుతుందన్నారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే చేపలను డిమాండ్ ఎక్కువగా ఉండే ఇతర రాష్ట్ర ప్రాంతాలకు కూడా మార్కెటింగ్ చేసి అధిక లాభాలను పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకన్న, జిల్లా మత్స్యశాఖ అధికారి రాణాప్రతాప్, డీపీవో, తహసీల్దార్ జిల్లా మత్స్యసహకార సంఘ అధ్యక్షులు, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వందేమాతరం జాతీయ గీతానికి 150ఏళ్లు

**-కలెక్టరేట్‌లో సామూహిక గీతాలాపన**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ వందేమాతరం జాతీయ గీతాన్ని రచించి నేటితో 150సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పో, అనిల్‌కుమార్‌లు జిల్లా అధికారులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆయా శాఖల జిల్లా అధికారులు దక్షిణమూర్తి, మరియన్న, శ్రీనివాసరావు, శ్రీనివాస్, కృష్ణవేణి, వెంకటరమణ, వడ్డెబోయిన శ్రీనివాస్, డిపిఆర్‌వో రాజేంద్రప్రసాద్, పవన్‌కుమార్, విజయ, విజయకుమారి, మురళి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కొప్పు ప్రసాద్, నక్కుబాయి, కిషోర్, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో వందేమాతరం గేయాలాపన

జనగామ టౌన్, నవంబరు 7 ప్రభాతవార్త :



స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 యేండ్లు పూర్తయింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో శుక్రవారం ఉదయం సామూహికంగా వందేమాతరం గేయాలాపన చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వు మేరకు కలెక్టరేట్లో వందేమాతరం గేయాన్ని ఉద్యోగులు ఆలపించారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అడిషనల్ కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్షలోమ్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.